

# ఆత్మజీవన విజ్ఞానము



రూహి సంస్థానము





1వ పుస్తకము

# ఆత్మజీవన విజ్ఞానము

రూహి సంస్థానము

Books in the Series:

Below are the current titles in the series designed by the Ruhi Institute. The books are intended to be used as the main sequence of courses in a systematic effort to enhance the capacity of youth and adults to serve their communities. The Ruhi Institute is also developing a set of courses that branch out from the third book in the series for training Bahá'í children's class teachers, as well as another set from Book 5 for raising up animators of junior youth groups. These, too, are indicated in the list below. It should be noted that the list may undergo change as experience in the field advances, and additional titles will be added as a number of curricular elements under development reach the stage where they can be made widely available.

| | |
|---|---|
| Book 1 | *Reflections on the Life of the Spirit* |
| Book 2 | *Arising to Serve* |
| Book 3 | *Teaching Children's Classes, Grade 1* |
| | *Teaching Children's Classes, Grade 2* (branch course) |
| | *Teaching Children's Classes, Grade 3* (branch course) |
| | *Teaching Children's Classes, Grade 4* (branch course) |
| Book 4 | *The Twin Manifestations* |
| Book 5 | *Releasing the Powers of Junior Youth* |
| | *Initial Impulse: The first branch course of Book 5* |
| | *Widening Circle: The second branch course of Book 5* |
| Book 6 | *Teaching the Cause* |
| Book 7 | *Walking Together on a Path of Service* |
| Book 8 | *The Covenant of Bahá'u'lláh* |
| Book 9 | *Gaining an Historical Perspective* |
| Book 10 | *Building Vibrant Communities* |
| Book 11 | *Material Means* |
| Book 12 | *The Institution of Marriage* |
| Book 13 | *Engaging in Social Action* |
| Book 14 | *Participating in Public Discourse* |

Copyright © 2014, 2022 by the Ruhi Foundation, Colombia
All rights reserved. Edition 4.1.2.PE published Telugu in January 2024

Originally published in Spanish as *Reflexiones sobre la vida del espíritu*
Copyright © 1987, 1995, 2008, 2020 by the Ruhi Foundation, Colombia
ISBN 978-958-59880-3-3

Permission for a limited printing of this book in Telugu has been granted Regional Bahá'í Training Institute of AP and TS by the Ruhi Institute.

Ruhi Institute
Cali, Colombia
Email: instituto@ruhi.org
Website: www.ruhi.org

Regional Training Institute Board of AP and TS
Bahá'í Bhvan,
9-1-97, Tatachar Compound,
Secunderabad 500 025, India

# విషయ సూచిక


శిక్షకుడికి కొన్ని సూచనలు . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . v

బహాయి దివ్యలేఖనాలను అర్థం చేసుకోవడం . . . . . . . . . . . . . . . . . . . . . . 1

ప్రార్థన . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 15

జీవితము - మరణము . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 33

# శిక్షకుడికి కొన్ని సూచనలు

రూహి సంస్థానం సమర్పించిన శిక్షణాక్రమాల ప్రధాన అనుక్రమణికలోని మొదటి పుస్తకమైన ఆత్మ జీవన విజ్ఞానము ను అధ్యయనం చేస్తున్న ప్రదేశాల సంఖ్య ఎన్నో సంవత్సరాలుగా పెరుగుతూ వస్తున్నది. ఈ అధ్యయన పాఠ్యాలను - చాలా సందర్భాలలో - క్రమం తప్పకుండా ఒక అధ్యయన కేంద్రంలో సమావేశమౌతూ ఉండేవారో, విశేషాధ్యయన నిమిత్తం ఏర్పాటయ్యే ఒక శిబిరంలో పాల్గొనేవారో, అలాంటి శిబిరాలకు పాఠశాల సెలవు దినాలలో వచ్చేవారో అయిన - మిత్రులు చదవడం, చర్చించడం జరుగుతున్నది. సందర్భమేదైనా కావచ్చు - బృందంలోని ఒక సభ్యుడు శిక్షకుడిగా వ్యవహరిస్తాడు. శిక్షకుడికీ, బృందంలోని తక్కిన సభ్యులకూ మధ్యన ఉండే సంబంధం ఒక అధ్యాపకుడికీ, విద్యార్థికీ మధ్యన ఉండేలాంటిది మాత్రం కాదు; ప్రతి ఒక్కరూ జ్ఞానార్జనను ఆశించే ప్రక్రియలో వారంతా శ్రద్ధగా నిమగ్నులై ఉంటారు. అలా అని, శిక్షకుడు తాను కేవలం నిర్లిప్తంగా, అభావంగా చూస్తూ ఉండే నిర్వాహకుని గానూ మిగిలిపోడు. అనుక్రమణికలోని తగినన్ని శిక్షణాక్రమాల అధ్యయనాన్ని పూర్తి చేసి, అవి సూచించిన సేవాకార్యక్రమాలను చేపట్టిన అతడు/ఆమె, అధ్యయనం చేయబడుతున్న పాఠ్యం యొక్క ప్రయోజనాన్ని సాధించడంలో బృందసభ్యులలో ప్రతి ఒక్కరికీ తోడ్పాటును అందించడం జరుగుతుంది. 1వ పుస్తకానికి శిక్షకులుగా వ్యవహరించే వారు, ఈ ఉపోద్ఘాతంలో ఇవ్వబడిన భావనలను ఎప్పటికప్పుడు పునశ్చరణ చేసుకోవడం తమకు ఉపకరిస్తుందని గమనించగలరు.

సంస్థానం వారి ఈ తొలి శిక్షణాక్రమానికి, ప్రపంచవ్యాప్తంగా నివసిస్తున్న పలు నేపథ్యాల వారూ విచ్చేస్తారు. వారిలో కొందరు, ఈసరికే బహాయీ సమాజ సభ్యులూ, తాము అవలంబించిన దివ్యధర్మానికి సేవల నందించే సామర్థ్యాన్ని వృద్ధి చేసుకోదలచిన వారూ అయి ఉంటారు. కొందరు ఈ పాఠ్యక్రమాన్ని - ఒక మతంగా బహాయీ ధర్మాన్ని అన్వేషణాపూర్వకంగా అధ్యయనం చేయదగినదిగా పరిగణిస్తారు. మరి కొందరు, బహాయీ ఆదర్శాల పట్ల ఆకర్షితులై, ఆ సమాజం యొక్క లక్ష్యాలతో, యత్నాలతో పరిచయాన్ని పెంపొందించుకోవాలని ఆశిస్తారు. ఇక యువజనులు అనేకమంది ఉండనే ఉంటారు. ఇక ప్రత్యేకించి, సమాజసేవ విషయంలో తమ సామర్థ్యాన్ని పెంపొందించుకునే క్రమంలో పలువురు యువజనులు - బహాయీ సమాజం ప్రోత్సహించే ఏదో ఒక కార్యక్రమం ద్వారా - ఈ శిక్షణాక్రమాన్ని తమ యత్నాలకు తొలి మెట్టుగా భావిస్తారు.

మొదటి నుండి కూడా, రూహి సంస్థాన శిక్షణాక్రమాలు - మనం మనదైన వేగంతో పయనిస్తూ, మన సాటివారికి సహకరిస్తూ, వారి సహకారా న్నందుకుంటూ పయనించగల మానవ సేవాపథాన్ని ఏర్పరుస్తాయన్న విషయం వీటిలో పాల్గొనేవారికి స్పష్టం కావాలి. ఈ పథంలో పయనించడం ద్వివిధములైన నైతిక ప్రయోజనాలను సూచిస్తుంది. అవేమిటంటే: వ్యక్తి తన స్వీయ ఆధ్యాత్మిక-మేధో సంపద్వికాసాలకు పూనుకోవడం; సమాజ పరివర్తనకు తోడ్పాటు నందించడం. ఈ పథగమనం అవగాహనకూ, విజ్ఞానానికీ, ఆధ్యాత్మిక లక్షణాలకూ, శ్లాఘనీయ వైఖరులకూ, దక్షతా నిపుణతల సంచయం అవసరమైన పలువిధ సామర్థ్యాల అభివృద్ధితో కూడి ఉంటుంది. శిక్షణాసంస్థాన పుస్తకాలు వెలికితీసి అందించే పరిజ్ఞానానికి ప్రధాన మూలాలు - ఒక వంకన బహాయి దివ్యధర్మ బోధనలలోనూ, వేరొక వంక, భౌతిక ఆధ్యాత్మిక నాగరికతను పురోగమింప చేయడంలో ప్రపంచవ్యాప్త బహాయి

సమాజం సంచిత పరచుకుంటున్న అనుభవంలోనూ ఉన్నాయి. సంస్థానానికి స్ఫూర్తి నిస్తున్నది - ఒక వ్యక్తిగా మనం రూపుదిద్దుకునే స్థాయిని గురించీ, మనం నిర్మించే సమాజం గురించీ బహాఉల్లాకు గల దార్శనికతే! వీటిల్లో పాల్గొనేవారందరూ - తమ వైయక్తిక నేపథ్యాల ప్రమేయం లేకుండా - ప్రతి పుస్తకంలోని ప్రతి భాగంలోనూ ప్రస్ఫుటమౌతున్న ఈ దార్శనికతను ఆదరిస్తారని బలంగా విశ్వసించడమైనది.

అనుయాయులను సంపాదించుకునేందుకు అనువుగా అనిపించే ఏ విధానాన్నైనా ఉపయోగించడానికి మతవిశ్వాసాలూ, భావజాలాలూ ఆకాంక్షిస్తున్న ప్రపంచంలో, దివ్యధర్మంతో పరిచయంలేని ఎవరికైనా రూహి సంస్థాన ఉద్దేశ్యాలను గురించి సరైన సందేహాలే కలుగుతాయి. వాటిలో ప్రధానమైనవి: ''నా మతాన్ని మార్చుకోమంటు న్నారా?'' లేదా ''నన్ను ఏదైనా మతంలోకి చేరమంటున్నారా?'' లాంటివి. అటువంటి ప్రశ్నలు - శిక్షణా క్రమాల పరంపర లక్ష్యాన్ని పైన వర్ణించినట్లుగా విశదీకరించే అవకాశాన్ని శిక్షకుడికి ఇస్తాయి. సమాజంలో తమ మిత్రులూ చేరేలా చూడాలన్న ఉత్సుకత బహాయిలకు ఉండటం సహజమే, అయినా - వారి బోధనలే వారిని మతాంతరీకరణకు పూనుకోకుండా నిరోధిస్తున్నాయని, శిక్షకుడు చెప్పవచ్చు. శిక్షణాసంస్థాన శిక్షణాక్రమాలు ఏర్పరచిన సేవాపథంలో పయనించడమన్నది బహాఉల్లా బోధనల పట్ల నిరంతరావగాహననూ, దృఢీకరణనూ తప్పనిసరి కావిస్తున్నది. అధ్యయన పాఠ్యాలు వీటిని నిర్ద్వంద్వంగా పరిచయం చేసేందుకు యత్నిస్తాయి; సమ్మతి, విశ్వాసం అనేవి, స్వేచ్ఛగా, వత్తిడికి లోనవకుండా ప్రతి ఒక్కరూ పర్యాలోచన చేయవలసిన అంశాలు.

మరి, ఈ పుస్తకం ఆరంభమౌతున్నది పరంపరలోని పుస్తకాలన్నింటికీ కీలమైన అవగాహనాంశంతోనే నంటే ఆశ్చర్యపోవలసిందేమీ లేదు. పవిత్ర లేఖనాలను చదవడమంటే, ఒక వ్యక్తి తన జీవితకాలంలో తనకు తారసపడిన వేలాది పుటలను అలవోకగా చదివేయడం లాంటిది కానే కాదు; ''బహాయి దివ్యలేఖనాలను అర్థం చేసుకోవడ,'' మనే భాగం, పావనగ్రంథభాగాలను ప్రతిరోజునా పఠించి వాటి భావంపై పర్యాలోచన చేసే అలవాటును పెంపొందించ యత్నిస్తుంది. సేవాపథంలో ప్రవేశించే సహయోగులకు, ఈ అలవాటు ఎంతైనా ఉపకరిస్తుంది. దాని అధ్యయనంలో వారికి తోడ్పడేందుకు గాను అవగాహన అనే అంశం గురించి శిక్షకుడు ఎక్కువగా ఆలోచించాలి.

బహాయి దివ్యలేఖనాలలో ప్రగాఢమైన ఆధ్యాత్మిక సత్యాలు నిక్షిప్తమై ఉంటాయి; వాటి అనంతార్థాన్ని అవగతం చేసుకునే క్రమంలో మనం పురోగమించే కొద్దీ నిర్ణీత గమ్యాన్ని ఎన్నటికీ చేరజాలమని మనం తెలుసు కుంటాం. మామూలుగా ఒక గ్రంథభాగపు మౌలికార్థం, దానిని మనం మొదటిసారిగా చదువుతున్నప్పుడు అర్థ మౌతుంది; 1వ విభాగం దీనినే ప్రారంభస్థానంగా పరిగణిస్తున్నది. ఆ విధంగా, ''ప్రపంచాభ్యుదయమును పవిత్ర, మహత్తర కార్యముల ద్వారాను, శ్లాఘనీయ, సముచితవర్తన ద్వారాను సాధింపవచ్చును'' అనే ఉల్లేఖనాన్ని చదివిన తరువాత, సహయోగులను: ''ప్రపంచాభ్యుదయాన్ని ఎలా సాధించవచ్చు?'' అని మామూలుగానే ప్రశ్నించడం జరుగుతుంది. చూడటానికి, ఇలాంటి ప్రశ్నలలో, అభ్యాసాలలో చాలావరకూ సులభమైనవిగానే కనిపిస్తాయి. కాని, ఆరంభం ఈ విధంగానే ఉండాలన్న సంస్థాన నిర్ణయాన్ని ఎన్నో ఏళ్ల అనుభవం బలపరుస్తున్న ట్లున్నది. గ్రంథభాగపు సత్యపు పొరలను శోధించే తొందరపాటులో, దాని నిర్దిష్టార్థాన్ని మేధస్సు ఉపేక్షించరాదని మనమందరమూ గుర్తుంచు కోవడం అవసరం. అవగాహనకు సంబంధించిన ఈ తొలిస్థాయి పట్ల అప్రమత్తత, బృందచర్చకు అత్యావశ్యకమని కూడా నిరూపితమైంది; వైయక్తిక అభిప్రాయాలకు చైతన్యాన్ని సంతరించుకునే వీలును కల్పించినప్పుడు తక్షణమే సాధ్యపడే భావైక్యతను, అది - పటిష్టపరుస్తుంది.

గ్రంథభాగాలలో చాలా వాటికి సంబంధించిన సన్నిహిత అర్థాన్ని అవగతం చేసుకోవడానికి, అసందర్భ

పదాలపై సుదీర్ఘచర్చ సాగడం లబ్ధిని చేకూర్చదని గ్రహించడం ఇక్కడ ప్రధానం. అయినప్పటికీ, ఒక బృందానికి, సందర్భవశాత్తూ, ఒక పదం నిమిత్తమై నిఘంటువులో అన్వేషించవలసిన అవసరం కలగవచ్చు. అయితే పరిపూర్ణ వాక్యాల నుండీ, పేరాగ్రాఫుల నుండీ ఆయా పదాల అర్థాలను ఎలా గ్రహించాలో నేర్చుకోవడమే, సహయోగులకు అత్యంత ప్రయోజనకరం.

అవగాహన, సన్నిహిత అర్థ పరిధిని మించి విస్తరించడానికి, భావాలు నిర్దిష్టంగా ఎలా అభివ్యక్త మౌతాయో నిరూపించే ఉదాహరణలు తోడ్పడగలవు. ఈ విషయంలో, సూటిగా సాగే అభ్యాసాలే అవసరవౌతాయి. ఉదాహరణకు, 2వ విభాగంలో, సహయోగులను - వారు అప్పుడే చదివి ఉన్న ఒక ఉల్లేఖనం నేపథ్యంలో కొన్ని లక్షణాలు శ్లాఘనీయాలేనా అని ప్రశ్నించడం జరిగింది. 4వ విభాగంలోని ఇలాంటి అభ్యాసంలోనే, ఐదు సద్గుణాలను పేర్కొనమని, వాటిలో దేనినైనా - పవిత్ర లేఖనాలలో ''సమస్త మానవ లక్షణ ములకు మూలము,'' గా వర్ణితమైన ''సత్యసంధత'' లేకుండా - అలవరచుకోవడం సాధ్యమేనేమో నిర్ణయించమని వారిని ప్రోత్సహించడం జరిగింది.

ఈ భాగం - తన లక్ష్యసాధన కోసమని, ఇవ్వబడిన గ్రంథభాగాల అంతఃసూచనలలో కొన్నింటిని గురించి ఆలోచించమని సహయోగులను కోరడం ద్వారా, అవగాహనపరంగా మరింత పురోభివృద్ధిని ఆశిస్తుంది. ఉదాహరణకు, 2వ విభాగంలో ''ప్రపంచంలో సజ్జనుల సంఖ్య ఎంత తక్కువగా ఉన్నదంటే అసలు వారి కార్యకలాపాలకు ఎలాంటి ప్రభావమూ లే,'' దన్న వ్యాఖ్య నిజమేనేమో నిర్ణయించమని వారిని కోరడం జరిగింది. ఇక్కడ ఉద్దేశ్యం: కేవలం అభిప్రాయాన్ని ఆహ్వానించడం మాత్రమే కాదు. శిక్షకుడు కాస్త సమయాన్ని తీసుకుని, సహయోగుల సమాధానాలకు కారణాలను రాబట్టాలి. పూర్వవిభాగంలోని మొదటి ఉల్లేఖనంతో విభేదిస్తుంది కనుక, ఆ వ్యాఖ్య నిస్సందేహంగా తప్పే అయి ఉంటుందన్న నిర్ణయానికి బృందం రావలసి ఉంటుంది. ఇలాంటి అభ్యాసానికి మరో ఉదాహరణ: బహాయిలు తమ దోషాలను ఇతరుల ఎదుట ఒప్పుకోవచ్చునా అన్న ప్రశ్న. ఒప్పుకోలును పాపవిమోచన మార్గంగా వినియోగించడంపై పవిత్ర లేఖనాలలో గల నిషేధాన్ని ఇది ప్రస్తావిస్తుంది. దీనిని అధ్యయనం చేయబడిన ఏ గ్రంథభాగంలోనూ ప్రస్ఫుటంగా ప్రస్తావించడం జరగలేదు. ''నిన్ను పరిగణనకు పిలుచుటకు ముందుగనే, ప్రతిదినమున నిన్ను నీవే గణనకు తెచ్చుకో,'' మనే ప్రవచన భావాన్ని శోధించడం ద్వారా మాత్రమే దీనిని వెలికి తీయవచ్చు.

ఈ భాగంలోని అభ్యాసాలు, చర్చించబడుతున్న గ్రంథభాగాలలో నిక్షిప్తమైన అర్థం యొక్క పరిధిపై ఏ విధంగానూ అధిపత్యాన్ని వహించ యత్నించవు. ప్రతి శిక్షకుడూ పర్యాలోచించవలసిన ప్రశ్న: ఇవ్వబడిన అభ్యాసంపై ఎంత మేరకు చర్చ జరగాలన్నది. సంబంధితమైనవే అయినా, ప్రాధాన్యత లేని పలు అంశాలను పరిచయం చేయడం ద్వారా జరిగే సుదీర్ఘ చర్చోపచర్చలు అధ్యయనపాఠ్యాల ప్రభావాన్ని కుదించివేస్తాయన్న అంశాన్ని ఇక్కడ మనస్సులో ఉంచుకోవడం ఇక్కడ ప్రధానం. ప్రతి బృందమూ, ప్రగతిపరంగా ఒక సహేతుకమైన ఒరవడిని నెలకొల్పుకోవాలి; సహయోగులు కూడా, తాము తమతమ పటిమలకు అనుగుణంగా, సుస్థిర ప్రగతిని సాధిస్తున్నామన్న విశిష్టానుభూతికి లోను కావాలి. అయితే, బృందాలు - ఆలోచనాత్మక విశ్లేషణ లేకుండా ఆయా విభాగాలను త్వరత్వరగానో, పైపైనో చదివి ముగించివేయడం జరగకుండానూ; ఈ తీరున కేవలం సమాధానాలను నింపివేసి శాశ్వత ఫలితాలను ఎన్నటికీ సాధించకనే ముందుకు సాగిపోకుండానూ శిక్షకుడు అప్రమత్తంగా ఉండాలి.

కొంత ప్రస్తావన అవసరమైన ఆఖరు అంశం: బృందంలోని ప్రతిసభ్యుడూ - అధ్యయన పాఠ్యాలు ప్రోత్సహించిన జ్ఞానార్జనా ప్రక్రియలో తప్పక నిమగ్నమై ఉండేలా చూడవలసిన విధి శిక్షకుడిపైనే ఉంటుంది.

మాట్లాడమని ఏ ఒక్కరినీ వత్తిడి చేయకుండానే, చర్చలలో సంపూర్ణ భాగస్వామ్యం ఉండేలా చూడడం ఒక్కోసారి సవాలే. ఈ సవాలును, ''ఇది మీకెలా అర్థమైంది?'' లాంటి ప్రశ్నలను అప్పుడప్పుడూ అడగడం ద్వారా ఎదుర్కోవచ్చు నన్నది మొదటినుండీ గ్రహించవలసిన అంశం. ఈ రకమైన ప్రశ్నలు జ్ఞానాన్నీ, సత్యాన్నీ అభిప్రాయ స్థాయికి కుదిస్తాయి. ఇకప్పుడు, బృంద సభ్యుల చర్చ నిజానికి మరింత అవగాహనకు ఊతమిచ్చే వాతావరణాన్ని నెలకొల్పడం కష్టమని కూడా నిరూపిత మౌతుంది.

ఈ పుస్తకంలోని రెండవ భాగం, మొదటి భాగం మాదిరిగానే, ఆధ్యాత్మిక జీవితానికి అత్యావశ్యకమైన ఒక అలవాటుకు - అంటే క్రమంతప్పకుండా (రోజూ) ప్రార్థించడానికి - సంబంధించి ఉంది. ప్రారంభ విభాగంలోనే ఇది - ''సేవా పథ'' భావనను స్పష్టీకరిస్తున్నది; ఈ పథంలో పయనించాలంటే, మనకు ద్విముఖీనలక్ష్యం ఉండాలని ఇది సూచిస్తున్నది. సహయోగులు ఈ ఉద్దేశ్య స్వాభావికతను గురించిన లోతైన అవగాహనను కలిగించే ఉల్లేఖనాల తొలి సంచయాన్ని చర్చిస్తారు; ఈ అంశాన్ని భావి శిక్షణాక్రమాలలో విశదీకరించడం జరుగుతుంది.

ఈ అంశం నేపథ్యంలో - ఈ భాగం ప్రార్థనాప్రాధాన్యతను అధ్యయనం చేయడాన్ని వివరిస్తుంది. మునుపటి పేరాగ్రాఫులలో వర్ణితమైన లాంటి విధానాన్నే ఇదీ అవలంబిస్తుంది. అధ్యయనం చేయబడుతున్న పవిత్రలేఖన భాగాల భావాన్ని గ్రహించడంలో ముందంజ వేయగలిగేందుకు వీలుగా ప్రశ్నలనూ, అభ్యాసాలనూ రూపొందించడం జరిగింది. బృందం ఈ భాగంలో పురోగమిస్తూ ఉండగా శిక్షకుడు గతకాలపు భాష్యాలలో, ఆచారాలలో వేళ్లూనుకుని ఉన్న భావనలను కొన్నింటిని విశ్లేషిస్తూ, సందేహాలను నివృత్తి చేయవలసి ఉంటుంది. కొన్ని సాంప్రదాయాలలో, అంతఃస్థితి ప్రాధాన్యతను - ఆరాధనాపరమైన తంతులూ, రీతులూ మరుగున పడవేశాయి; శరీర పోషణ కవసరమైన ఆహారానికి ఏ మాత్రమూ తీసిపోనిదీ, ఆత్మకు అత్యావశ్యకమైనదీ అయిన ప్రార్థన యొక్క ప్రాధాన్యతను పలువురు అలక్ష్యం చేస్తున్నారు.

అన్నింటికన్నా, ఈ భాగం ''భగవంతునితో సంభాషించి'' ఆయనకు చేరువ కావాలన్న ఆకాంక్ష ను సహయోగులలో రేకెత్తించేందుకు ఉద్దేశితమైంది. ఇందులో చర్చితమైన భావాలలో- ప్రార్థనాస్థితిలోనికి ప్రవేశించడ మంటే ఏమిటి; ప్రార్థనాసమయంలో మన మనస్సుల, మేధస్సుల తీరు; ఏకాంతంగా ఉన్నా, సమూహంలో ఉన్నా మనచుట్టూ నెలకొనవలసిన పరిస్థితులు మొ. వి ఉన్నాయి. వాస్తవానికి, సామాజిక ఆరాధనతో ఉత్పన్నమైన శక్తులను గురించి కొంత యోచించిన మీదట, ప్రార్థనా, ఆరాధనా (భక్తి) సమావేశాలను ఏర్పాటు చేయవలసిందిగా సహయోగులను కోరడమైనది.

ఈ పుస్తకంలోని మూడవ భాగం - ''జీవితము - మరణము'' యొక్క అధ్యయనం సేవాపథంలో పయనించాలన్న నిబద్ధతను దృఢపరచి, దానికి మరింత ప్రగాఢ భావనను చేకూరుస్తుందని ఆశించడమైనది. పరిపూర్ణ జీవితమంటే మన ఆత్మలు మన ఐహిక జీవితాన్ని అధిగమించి, దైవలోకాలలో శాశ్వత పురోగమనాన్ని కొనసాగించడమే; ఈ పరిపూర్ణ జీవిత నేపథ్యంలో ప్రాపంచిక సేవను చక్కగా అవగాహన చేసుకోవచ్చు. సాంకేతిక శిక్షణకు భిన్నంగా ఉండే విద్యా/శిక్షణాప్రక్రియలో - సహయోగులు తాము చేస్తున్నదాని భావం పట్లనూ, ప్రాధాన్యత పట్లనూ ఎక్కువగా అప్రమత్తులై ఉండాలి. అలాంటి అప్రమత్తత పెరిగితేనే - వారు తమ స్వీయజ్ఞానానికి క్రియాశీలక, బాధ్యతాయుత ''యజమానులు '' అవుతారని, అనుభవం సూచిస్తున్నది.

ఈ భాగంలోని ప్రతి విభాగమూ, బహాయి పవిత్ర లేఖనాల నుండి ఎంపిక చేసిన 1-3 ఉల్లేఖనాలతో

మొదలౌతుంది; వాటిని అనుసరించి కొన్ని అభ్యాసాలుంటాయి. ఈ భాగంలో ప్రస్తావితమైన ఉల్లేఖనాల భాష, ముందటి రెండింటిలోనూ ప్రయోగించబడిన భాషకన్నా మరింత ప్రౌఢంగా ఉంటుంది. అయితే, కఠిన పదాలపై బృందం దీర్ఘాలోచనామగ్నులు కానవసరం లేదు; ఒక్కొక్క విభాగంలోనూ చర్చించబడినదీ, అభ్యాసాలు నిర్దిష్టంగా బహిర్గతం చేయడానికి యత్నిస్తున్నదీ అయిన మూల భావనను ప్రతి ఒక్కరూ గ్రహించేలా శిక్షకుడు చూస్తాడు.

విషయస్వభావాన్ని బట్టి, నిర్దిష్టమైన ఉదాహరణలతో కూడిన అభ్యాసాలు చాలా తక్కువ, అరుదు కూడా; చాలావరకూ, అవి భావాత్మక స్థాయిలోనే సాగేలా ఉంటాయి. అభ్యాసాలలో వేయబడిన ప్రశ్నలలో కొన్నింటికి సత్వరంగానో, స్పష్టంగానో ప్రత్యుత్తరాలను ఇవ్వడం సాధ్యం కాదని గమనించాలి. విషయపరమైన అవగాహనను కలిగించేందుకే వాటిని ప్రతిపాదించడం జరిగింది; సహయోగులు కేవలం అటువంటి ప్రశ్నలను గురించి ఆలోచిస్తుంటేనే, అధ్యయనలక్ష్యం నెరవేరుతుంది.

మొదటి విభాగాలలో అనేకం ఆత్మకూ దేహానికీ - ఈ రెండింటి సమ్మేళనమే భూమ్యుపరితలంపై మనుగడ సాగిస్తున్న మానవుడు - మధ్యన గల సంబంధం మీదికి దృష్టిని సారిస్తాయి. ఈ విభాగాలలో ప్రతిపాదితమైన మౌలికాంశం - ఆత్మ ఒక భౌతికపదార్థం కాదని; దేహంతో దీని సంబంధాన్ని అద్దంలో అగుపించే దివ్వెతో పోల్చవచ్చు. అద్దపు ఉపరితలంపై దుమ్ము పేరుకుపోవడం కానీ, ఆఖరుకు అద్దం పగిలిపోవడం కానీ దివ్వె కాంతిని ప్రభావితం చేయజాలదు. మృత్యువు అనేది - దేహానికీ, ఆత్మకూ మధ్యన గల సంబంధం తెగిపోయినప్పటి ఒక స్థితి మార్పు; అటుపై, ఆత్మ తన సృష్టికర్త వంకకు నిరంతర పయనాన్ని కొనసాగిస్తుంది.

తరువాత, జీవిత పరమార్థం - అంటే భగవంతుడిని తెలిసికోవడం, ఆయన సాన్నిధ్య సాధన- అన్న అంశం మీదికి ఈ భాగం మరలుతుంది. ఇక్కడ చర్చ - రెండు బృహద్విషయాల చుట్టూతా పరిభ్రమిస్తుంది. మొదటిది ఈ ప్రపంచంలో మన జీవితాల పరమార్థం, రెండవది మరణానంతరం ఆత్మ సాగించే ప్రస్థానం. ఆత్మ భగవంతుడికి ప్రతీక; ఆయన సకల నామాలనూ, లక్షణాలనూ అది ప్రతిఫలిస్తుంది. అయినప్పటికీ, మానవ దేహంలో సహజ శక్తి అంతర్భూతమై ఉన్నది; అది కేవలం, మానవాళికి మార్గదర్శనం చేసేందుకై ఎప్పటికప్పుడు విచ్చేసే పావన అస్తిత్వాలైన భగవంతుని దివ్యావతారాల తోడ్పాటుతోనే వృద్ధి చెందుతుంది. వా రొసగే ఆధ్యాత్మిక విద్యాశిక్షణ ద్వారా, మనలో నిక్షిప్తమై ఉన్న నిధులు బహిర్గత మౌతాయి.

మరణాంతరం ఆత్మ పయనాన్ని గురించి, సహయోగులు పర్యాలోచించేందుకు గాను - భగవంతునికి విధేయులు నిజమైన సంతోషాన్ని పొందుతారు; మనలో ఎవ్వరికీ మన స్వీయాంతం ఎలా ఉంటుందోకూడా తెలియదు కనుక మనం ఒకరినొకరం క్షమించుకోవాలి, ఒకరి కన్నా ఒకరం అధికులమని భావించుకోకూడదు; ఈ ప్రపంచంలో మాదిరిగానే, అనంతర ప్రపంచంలోనూ ఆత్మ తన పురోగమనాన్ని కొనసాగిస్తుంది, ఇక్కడ మనం సంతరించుకున్న ఆధ్యాత్మిక ప్రావీణ్యతలు అక్కడ మనకు తోడ్పడి, సహకరిస్తాయి; మనకు ప్రియమైన వారిని పై లోకాలలో మనం గుర్తిస్తాం, ఈ ప్రపంచంలో మన జీవితాలను జ్ఞప్తికి తెచ్చుకుంటాం, పావనుల, పుణ్యాత్ముల ఆత్మల సాంగత్యాన్ని ఆస్వాదిస్తాం - వంటి వివిధాంశాలను వెల్లడించడం జరిగింది.

ఈ భాగం - అనంతర ప్రపంచంలో చేకూరే ప్రయోజనాలను గురించిన అభయప్రదానం చేస్తూ, ఈ జీవితంలో చోటుచేసుకునే మార్పులకూ, యాదృచ్ఛిక పరిణామాలకూ మనకు విచారాన్ని తెచ్చిపెట్టే అవకాశాన్ని ఇవ్వవద్దని సూచించే బహాఉల్లా పవిత్ర లేఖన భాగంతో ముగుస్తుంది. ఇక, తాము అధ్యయనం చేసింది, తమ వైయక్తిత జీవితాలకు ఎలా అనువర్తితమౌతుందో ఆలోచించవలసిందని సహయోగులను కోరడమైనది.



# బహాయి దివ్యలేఖనాలను అర్థం చేసుకోవడం

**ఉద్దేశ్యం**

ప్రతిదినమూ పవిత్రలేఖన భాగాలను పఠించి,
వాటి భావాన్ని సమీక్షించుకునే
అలవాటును పటిష్టపరచడం

## 1వ విభాగము

అనుదినమూ, పవిత్ర లేఖన భాగాలను పఠించి వాటి భావాన్ని సమీక్షించుకునే అలవాటును వృద్ధిచేసుకుని, పటిష్ట పరచుకోవడంలో మీకు సహకరించడమే యీ భాగం యొక్క ఉద్దేశ్యం. పవిత్ర లేఖనాల నుండి సంగ్రహించిన ఒక ఏకవాక్య ప్రవచనాన్ని చదివి ఒక ప్రశ్నకు బదులివ్వమని అడిగే సులభమైన అభ్యాసంతో మొదలవుతుంది యీ భాగం; ఆ ప్రవచనమే, ఆ ప్రశ్నకు జవాబౌతుంది. చేయడానికి సులభంగానే ఉన్నప్పటికీ, ప్రస్తావితమైన ప్రవచనాల అర్థాన్ని సమీక్షించుకుని, వాటిని కంఠస్థం చేయడంలో, అభ్యాసం మీకు తోడ్పడుతుంది.

> **"ప్రపంచాభ్యుదయమును పవిత్ర, మహత్తర కార్యముల ద్వారాను, శ్లాఘనీయ, సముచితవర్తన ద్వారాను సాధింపవచ్చును."**[1]

1. ప్రపంచాభ్యుదయమును ఎలా సాధించవచ్చు? ____________________

____________________

> **"ఓ బహా జనులారా! మాటలకు చేతలు విరుద్ధముగనుండు వారి మార్గములను మీ రనుసరింతు రేమో, జాగ్రత్త."**[2]

2. ఎవరి మార్గములను మనం అనుసరించకూడదు? ____________________

____________________

> **"ఓ అస్తిత్వకుమారా! నిన్ను పరిగణనకు పిలుచుటకు ముందుగనే, ప్రతిదినమున నిన్ను నీవే గణనకు తెచ్చుకో . . . "**[3]

3. పరిగణనకు పిలువబడేందుకు ముందుగనే మనమేం చేయాలి? ____________________

____________________

> **"వచించు: ఓ సోదరులారా! మాటలను కాదు, కార్యములను మీకలంకరణములు కానిండు."**[4]

4. ఏవి మనకు అసలైన అలంకరణములు కావాలి? ____________________

____________________

> **"పవిత్రవచనములును, నిర్మల మహత్తర కృత్యములును మహోత్కృష్ట కీర్తిస్వర్గమున కధిరోహించును."**[5]

5. పవిత్ర వచనములు, నిర్మల మహత్తర కృత్యములు ఏమౌతాయి? ____________________

____________________

____________________

## 2వ విభాగము

మీరు ఇప్పుడు చదివిన ఉల్లేఖనాలకు సంబంధించిన పలు అభ్యాసాలు ఈ క్రింద ఉన్నాయి. లేఖన భాగాల ప్రాధాన్యతపై మీ బృందంలో మరింతగా సమీక్షించుకోవడంలో తోడ్పడేందుకని వాటిని ఉద్దేశించడం జరిగింది; వాటిని యాంత్రికంగా చేయకూడదు. అంటే, దీని అర్థం ప్రతి అభ్యాసానికీ సుదీర్ఘ చర్చ అవసరమౌతుందని కాదు. అయితే, అభ్యాసం కష్టతరమైనదైతే, దానిని సమగ్రంగా గ్రహించడంలో, మీ బృంద శిక్షకుడు మీకు సహకరిస్తాడు.

1. ''శ్లాఘనీయ'' అంటే మెచ్చదగిన అని అర్థం. ఈ క్రిందివాటిలో ఏవేవి శ్లాఘనీయమైనవి?

   _____ మంచి కార్యకర్త కావడం

   _____ ఇతరులను గౌరవించడం

   _____ చదువరి కావడం

   _____ అబద్ధాలకోరు కావడం

   _____ సోమరి కావడం

   _____ ఇతరులకు సేవ చేయడం

2. ''నిన్ను పరిగణనకు పిలుచుటకు ముందుగనే'' అనే పదబంధానికి అర్థం ఏమిటి? ______________

   ________________________________________________________________

3. ఈ క్రింది వ్యాఖ్యలలో ఏవి నిజమైనవి?

   _____ ప్రపంచంలో సజ్జనుల సంఖ్య ఎంత తక్కువగా ఉన్నదంటే అసలు వారి కార్యకలాపాలకు ఎలాంటి ప్రభావమూ లేదు.

   _____ ఏ అంశమైనా ఇతరుల అభిప్రాయాలతో ఏకీభవించినప్పుడే సముచితం.

   _____ ఏ అంశమైనా భగవంతుని దివ్యబోధనలతో ఏకీభవించినప్పుడే సముచితం.

4. ఈ క్రిందివాటిలో ఏవి నిర్మల మహత్తర కృత్యములు:

   _____ పిల్లలను జాగ్రత్తగా చూసుకుంటూ, వారికి చదువు చెప్పడం

   _____ దొంగిలించడం

   _____ ఇతరుల ప్రగతికై ప్రార్థించడం

   _____ చిక్కునుండి బైటపడేందుకని, చిన్న అబద్ధాన్ని చెప్పడం

   _____ ఇతరులకు సాయపడి, ప్రతిఫలాన్ని ఆశించడం

5. ఇక్కడున్న ఏ పరిస్థితుల్లో ఒక వ్యక్తి మాటలు - అతని లేదా ఆమె చేతలకు భిన్నంగా ఉన్నట్లు?

_____ ఒక వ్యక్తి మనమందరమూ ఐకమత్యంతో ఉండాలని మళ్ళీమళ్ళీ చెబుతూ తానే కలహానికి కారకుడిగా ప్రవర్తిస్తాడు.

_____ ఒక వ్యక్తి సౌశీల్య జీవిత విలువలను ప్రశంసిస్తుంటాడు; అయితే, అతనికే వివాహేతర లైంగిక సంబంధాలుంటాయి.

_____ ఒక వ్యక్తి మద్యపానాన్ని నిషేధించిన మతాన్ని అనుసరిస్తూనే, తరచుగా మద్యాన్ని సేవిస్తూ ఉంటాడు.

_____ ఒక వ్యక్తి స్త్రీ పురుష సమానత్వాన్ని సమర్థిస్తాడు; కాని, ఒక యజమానిగా, ఒకే పనికి పురుషులకన్నా స్త్రీలకు తక్కువ వేతనాన్ని చెల్లిస్తాడు.

6. ఒక బహాయి తన తప్పును వేరొకరి సమక్షంలో ఒప్పుకోవచ్చునా? _____

_____

7. తప్పును ఒప్పుకునేందుకు బదులుగా అతడు లేదా ఆమె ఏం చేయాలి? _____

_____

8. "మహోత్కృష్ట కీర్తిస్వర్గ" మనే పదబంధానికి అర్థం ఏమిటి? _____

_____

9. చెడ్డపనుల ప్రభావం ప్రపంచం మీద ఎలా ఉంటుంది? _____

_____

10. చెడ్డపనుల ప్రభావం, వాటిని చేసేవారి మీద ఎలా ఉంటుంది? _____

_____

## 3వ విభాగము

ఇప్పుడు పవిత్ర లేఖనాలనుండి, ఈ క్రింది ఉల్లేఖనాలను చదివి పర్యాలోచించండి. ఆపై వాటిని కంఠస్థం చేసేందుకు యత్నించండి.

**"సత్యసంధత సమస్త మానవ లక్షణములకు మూలము."**[6]

1. సమస్త మానవ లక్షణాలకూ మూలం ఏమిటి? _____

_____

**"సత్యసంధత లేనిచో, సమస్త దైవలోకముల యందునను ప్రగతియును, విజయమును యే జీవికైనను అసాధ్యములే."**[7]

2. సత్యసంధత లేకపోతే అసాధ్యమయ్యేవి ఏవి? ______________________________

______________________________

**“ఓ జనులారా, మీ జిహ్వలను సత్యసంధతతో శోభాయమాన మొనరింపుడు, న్యాయాభరణ ముతో మీ యాత్మల నలంకరించుకొనుడు.”[8]**

3. మన జిహ్వలను దేనితో శోభాయమానం చేసుకోవాలి? ______________________________

______________________________

4. మన ఆత్మలను మనం దేనితో అలంకరించుకోవాలి? ______________________________

______________________________

**“నీ దృష్టిని పవిత్రముగ, నీ హస్తమును విశ్వసనీయముగ, నీ జిహ్వను సత్యవంతముగ, ఇక నీ హృదయమును జ్ఞానవంతముగ నుండనిమ్ము.”[9]**

5. ఎలా ఉండాలి మన దృష్టి ? ____________; మన హస్తం? ____________; మన జిహ్వ? ____________; మన హృదయం? ____________

**“భగవంతుని పటమంటపమున వసియింపుచు, అనంత కీర్త్యాసనములపై ప్రతిష్ఠితులైనవారు, తాము ఆకలితో మృతి నొందుచున్నను, తమ హస్తములను జాచి, తమ సాటివా డెంతటి దుష్టుడైనను, వ్యర్థుడైనను అన్యాయముగ నాతని సంపదను సంగ్రహింప నిరాక రింతురు.”[10]**

6. మనం ఆకలితో మరణిస్తున్నప్పటికీ, దేనిని నిరాకరించాలి? ______________________________

______________________________

______________________________

## 4వ విభాగము

ఈ భాగంలోని కొన్ని అభ్యాసాలు నిర్దిష్టమైన సమాధానాలను ఆశిస్తాయని, బహుశః మీరు రెండవ విభాగంలో గమనించే ఉంటారు. అలాంటి సందర్భాలలో సమాధానానికి సంబంధించి సందేహం కలిగినట్లైతే, మీరూ, మీసాటి సహయోగులూ ఏకాభిప్రాయానికి రావడంలో మీ బృంద శిక్షకుడు మీకు సహకరించ గలడు. ఇక మిగిలిన అభ్యాసాలకు చర్చయే సముచితం; ఎలాంటి ప్రత్యేకమైన సమాధానాన్నీ ఆశించడానికి లేదు. క్రింది అభ్యాసాలలో 3వది మొదటి రకానికి చెందగా, 6వది రెండవ రకానికి చెందుతుంది.

1. సత్యసంధత సమస్త మానవ సద్గుణాలకు మూలం. ఐదు సద్గుణాలను వ్రాయండి. ____________

______________________________

______________________________

2. సత్యసంధత లేకుండా మనం ఈ సద్గుణాలను అలవరచుకోగలమా? ____________________

3. ఈ క్రింది వ్యాఖ్యలలో ఏవి నిజమో నిర్ణయించండి:

____ అబద్ధాలను చెప్పినా మనిషి నిష్పక్షపాతి కాగలడు.

____ దొంగిలించేవాడి హస్తం విశ్వసనీయమైనది.

____ తనది కాని దానిని, విశ్వసనీయ హస్తం ఎన్నడూ తాకదు.

____ అసభ్య సాహిత్యాన్ని, చిత్రాలను చదవడం, చూడడం అన్నవి పవిత్రదృష్టిని కలిగి ఉండమన్న బహాఉల్లా ఉపదేశానికి విరుద్ధమైనవి.

____ సత్యసంధత అంటే అసత్యాన్ని ఆడకపోవడం.

____ నిజాయితీ - ఆత్మకు ఒక ఆభరణం.

____ సత్యసంధుడు కాని వ్యక్తి, ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందగలడు.

____ అప్పుడప్పుడు అబద్ధమాడితే తప్పులే దు.

____ మనిషి ఆకలితో ఉన్నప్పుడు దొంగిలించడం - భగవంతుడి దృష్టిలో - ఆమోదనీయమే.

____ ఏ వస్తువునైనా, తరువాత తిరిగి ఇచ్చివేస్తామన్న భావంతో, దాని యజమాని అనుమతి లేకుండా తీసుకోవడం - దొంగతనం కాదు.

____ మనం నిజాయితీగా నిష్పాక్షికంగా వ్యవహరిస్తూ, సత్యసంధుల మైనప్పుడు, మన హృదయం జ్ఞానవంతమౌతుంది.

____ కొంచెమైనా మోసం చేయకుండా వ్యాపారాన్ని విజయవంతం చేసుకోవడం అసాధ్యం.

4. మనిషి తనతో తాను అసత్యమాడటం సాధ్యమేనా? ____________________

5. అసత్యమాడినప్పుడు మనం కోల్పోయేదేమిటి? ____________________

____________________

6. మనమంతా సత్యసంధతను, నిజాయితీని అలవరచుకుంటే ప్రపంచం ఎలా ఉంటుంది? __________

____________________

____________________

____________________

## 5వ విభాగము

ఈ క్రింది ఉల్లేఖనాలను అధ్యయనం చేసి, కంఠస్థం చేయడానికి ప్రయత్నించండి. పవిత్ర లేఖన భాగాలను కంఠస్థం చేయడం ఎంతో సత్ఫలితాన్నిస్తుంది; కనుక మీరు అందుకు శాయశక్తులా యత్నించాలి. కాని, అలా అందరూ, ఆయా గ్రంథభాగాలను సులభంగా కంఠస్థం చేయలేరనుకోండి. అయితే, ఆయా భావాలను మన

మనస్సులలో శిలాక్షరాలుగా చెక్కుకుని, మూలపాఠానికి సాధ్యమైనంత దగ్గరగా ఉండే మాటలలో వాటిని వ్యక్తం చేసేందుకు యత్నించడం మనకు ఉపకరిస్తుంది.

> **‘‘దయాన్విత జిహ్వ మానవహృదయముల కాకర్షకము. ఆత్మకు ఆహారమది, వాక్కుల నర్థవంతము గావించునదది, జ్ఞానవివేకముల దీప్తికి మూలస్థానమది.’’[11]**

1. ఒక దయాన్విత జిహ్వను ఎలా వర్ణించవచ్చు? ____________________

____________________

____________________

____________________

2. వాక్కు (మాట) లపై దయాన్విత జిహ్వ ప్రభావం ఎలా ఉంటుంది? ____________________

____________________

> **‘‘ ఓ భగవత్ప్రియతములారా! ఈ పవిత్ర ధార్మికవిధానమున విభేద, వివాదముల కెవ్విధముగను అనుమతి లేదు. దురాక్రమణసేయు ప్రతి యొక్కడును దైవానుగ్రహమును కోల్పోవును.’’[12]**

3. పై ఉల్లేఖనం ప్రకారం, ఈ సంవిధానంలో వేటిని అనుమతించడం జరగలేదు? ____________________

____________________

____________________

4. దురాక్రమణ చేసేవాడు తనను తాను ఏం చేసుకుంటాడు? ____________________

____________________

> **‘‘ఈ యుగమున భగవత్ప్రియతముల యందలి విరోధము, కలహము, పోరాటము, విరక్తి, నిర్లిప్తతలు దక్క వేరేదియును, ఈ దివ్యధర్మమునకు తీవ్రతరహానిని కలిగింపజాలదు.’’[13]**

5. ఎటువంటి పరిస్థితులు దివ్యధర్మానికి తీవ్రతర హానిని కలిగిస్తాయి? ____________________

____________________

____________________

> **‘‘కేవలము మాటలలో మైత్రిని ప్రదర్శించుటతో సంతృప్తినొందకు, నీ మార్గమున తారసిల్లిన వారందరి నిమిత్తము నీ హృదయమును వాత్సల్యముతో జ్వలియింప నిమ్ము.’’[14]**

6. ఎటువంటి మైత్రితో మనం సంతృప్తిని చెందకూడదు? ____________________

7. మన హృదయంలో తేజోభరితంగా జ్వలించవలసిందేమిటి ? ____________________

____________________

“యుద్ధపు టాలోచన కల్గినపుడు, దాని నంతకు మించిన శాంతభావనతో ఎదిరించండి. విద్వేషభావ మంతకన్నను శక్తిసమన్వితమైన ప్రేమభావముతో నిర్మూలితము కావలె.”[15]

8. యుద్ధపు టాలోచనను దేనితో ఎదిరించాలి? ______________________________

______________________________

9. విద్వేషభావం దేనితో నిర్మూలితం కావాలి? ______________________________

______________________________

## 6వ విభాగము

పై ఉల్లేఖనాలను మనస్సులో ఉంచుకుని, ఈ క్రింది అభ్యాసాలను చేయండి:

1. “ఆకర్షకము”అంటే అయస్కాంతానికి మరో పేరు. దయాన్విత జిహ్వ (నాలుక) ఆకర్షకంగా ఎలా పనిచేస్తుంది?

______________________________

2. ఈ క్రింది పదబంధాలలో ఏవి దయాన్విత జిహ్వనుండి వెలువడతాయి:

_____ “నన్ను విసిగించకు!”

_____ “ఇది నీవెందుకు అర్థం చేసుకోవు?”

_____ “దయచేసి కాస్త ఆగుతావా?”

_____ “ఎంత ఘోరమైన పిల్లలో!”

_____ “ధన్యవాదములు, నీవు చాలా మంచివాడివి.”

_____ “నీ కివ్వడానికి ఇప్పుడు నాకు బొత్తిగా సమయం లేదు, పనిలో ఉన్నాను.”

3. ఈ క్రింది ఏ సందర్భాలలో విభేదమూ, వివాదమూ ఉన్నట్లు?

_____ సమాలోచన సమయంలో ఇద్దరు వ్యక్తులు ఏదో విషయంపై భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేస్తారు.

_____ సమాలోచన సమయంలో ఇద్దరు వ్యక్తులు మనస్తాపం చెంది, వాదించుకుంటారు.

_____ ఇద్దరు వ్యక్తులు వారంవారం జరిగే భక్తి సమావేశానికి వెళ్లడం మానివేస్తారు; ఎందుకంటే, ఆ ఇద్దరికీ ఒకరితో ఒకరికి మాటల్లేవు.

_____ ఏదో ప్రణాళిక గురించి కలిసి పనిచేస్తున్న బృందసభ్యులలో కొందరు, తక్కినవారు తమ బాధ్యతలను నిర్వర్తించడం లేదని అదేపనిగా ఫిర్యాదు చేస్తున్నారు.

4. ఇక్కడున్న సందర్భాలలో ఏవి, విరక్తికి సంకేతాలను సూచిస్తాయి?

_____ ఇద్దరు మిత్రులు ఒకరికొకరు వీధిలో తారసపడతారు, కాని ఒకరినొకరు పట్టించుకోరు.

_____ ఎవరో ఒకామె భక్తి సమావేశానికి చేరుకున్నది; ప్రతి ఒక్కరూ ఆమెకు సాదరంగా అభివాదం చేస్తారు.

_____ ఒకరిపట్ల ఒకరు మర్యాదగా ఉంటున్నప్పటికీ, ఇద్దరు బృందసభ్యులు ఒక ప్రణాళికలో కలిసి పనిచేయడానికి అయిష్టంగా ఉన్నారు.

5. ఈ క్రింది వ్యాఖ్యలు సత్యమేనేమో నిర్ణయించండి:

_____ ఎవరైనా సరే, తాను ఇతరుల గురించి ఏమనుకుంటున్నదీ సరిగ్గా చెప్పాలి; వారి మనస్సులు నొచ్చుకున్నా ఏమీ ఫర్వాలేదు.

_____ సంక్షోభ నివారణకు అబద్దాలు చెప్పినా ఫర్వాలేదు.

_____ సంక్షోభాన్ని ప్రేమతోనూ, ఆదరంతోనూ అధిగమించవచ్చు.

_____ ప్రేమతో పలికినప్పుడు మాటలు మరింత ప్రభావశీలంగా ఉంటాయి.

_____ ఎవరైనా తగాదాను మొదలుపెడితే, అతనితో తగాదా పడటం తప్పుకాదు.

_____ అనారోగ్యంగానో, విచారంగానో ఉన్నప్పుడు ఇతరులతో కటువుగా వ్యవహరించే హక్కు మనకుంది.

_____ ఇతరులు ఏదైనా తప్పు చేసినప్పుడు, వారిని చూసి నవ్వడం నిర్దాక్షిణ్యమే.

_____ మిత్రుల మధ్యన మనస్తాపాలు నెలకొన్నప్పుడు, పరస్పరం దగ్గరయ్యేందుకు, వారిలో ప్రతి ఒక్కరూ ప్రత్యేక యత్నాన్ని చేయాలి.

_____ మిత్రుల మధ్యన మనస్తాపాలు నెలకొన్నప్పుడు, ప్రతివారూ తాము పరస్పరం దగ్గరయ్యేందుకు రెండవవారు ప్రయత్నం చేసేంతవరకూ నిరీక్షించాలి.

## 7వ విభాగము

ఈ క్రింది ఉల్లేఖనాలను అధ్యయనం చేసి, కంఠస్థం చేయండి:

**"... పరోక్షనింద హృదయజ్యోతి నార్పివైచి, ఆత్మ జీవనము నంతమొందించును."**[16]

**"నీవు పాపివై యున్నంత వరకు, యితరుల పాపముల నుచ్చరింపకు."**[17]

**"నీపరముగ పల్కెడు చెడుమాటలు నీకు వినపడకుండుటకు, నీవు చెడు అనకు; నీ దోషములు పెద్దవిగా నగుపడకుండుటకు, పరుల దోషములను బృహత్తర మొనరింపకు ..."**[18]

**"ఓ అస్తిత్వకుమారా! నీ దోషములను మరచి యితరుల దోషముల యెడ నిరతుడ వగుదు వేల?"**[19]

1. పరోక్షనింద చేసే వాని మీద పరోక్షనింద ప్రభావం ఎలా ఉంటుంది? ____________________

____________________________________________

2. ఇతరుల పాపాలను గురించి ఉచ్చరించడానికి ముందు మనం ఆలోచించ వలసిందేమిటి? __________

____________________________________________

3. పరుల దోషాలను బృహత్తరం గావిస్తే, మనకేం జరుగుతుంది? ____________________

____________________________________________

4. ఇతరుల దోషాలను గురించి ఆలోచించేటప్పుడు, మనం గుర్తు చేసుకోవలసిం దేమిటి? __________

____________________________________________

## 8వ విభాగము

పై ఉల్లేఖనాలను మనస్సులో ఉంచుకుని ఈ క్రింది అభ్యాసాలను చేయండి:

1. ఇతరుల దోషాలపై దృష్టిని పెట్టే వ్యక్తి ఆత్మాభ్యుదయానికి ఏం జరుగుతుంది? ____________________

____________________________________________

2. సమాజంపై పరోక్షనింద ప్రభావం ఎలా ఉంటుంది? ____________________

____________________________________________

3. ఒక మిత్రుడు వేరొకరి తప్పులను గురించి మాట్లాడ నారంభించినప్పుడు మీరేం చేస్తారు? __________

____________________________________________

4. ఈ క్రింది వ్యాఖ్యలు సత్యమో, అసత్యమో నిర్ణయించండి:

_____ మనం ఎవరివైనా నిజమైన తప్పులను గురించి మాట్లాడుతున్నామంటే, మనం పరోక్షనింద చేయడం లేదన్నమాట.

_____ మనం ఒక వ్యక్తిలోని సుగుణాలను గురించీ, అదే సమయంలో అతని తప్పులను గురించీ మాట్లాడుతున్నామంటే, మనం పరోక్షనింద చేయడం లేదన్నమాట.

_____ పరోక్షనింద మన సమాజంలో ఒక మామూలు సంప్రదాయమై పోయింది; దానికి దూరంగా ఉండగలిగే క్రమశిక్షణను మనం అలవరచుకోవాలి.

_____ వేరొక వ్యక్తిని గురించి మనం అన్న మాటలను తిరిగి (ఇంకెక్కడా) ప్రస్తావించనని, శ్రోత మాటను ఇచ్చినట్లైతే, పరోక్షనిందవల్ల ఎలాంటి హానీ లేదు.

_____ ఐక్యతకు ప్రబలశత్రువులలో పరోక్షనింద ఒకటి.

_____ మనమెప్పుడూ ఇతరుల గురించే మాట్లాడుతూ ఉండే అలవాటును చేసుకున్నట్లైతే, పరోక్షనింద లోకి సులభంగా జారిపోగలం.

_____ కొన్ని బాధ్యతల అప్పగింత కోసమని, వివిధ వ్యక్తుల సామర్థ్యాలపై స్థానిక ఆధ్యాత్మిక సభ సమావేశంలో చర్చించడం జరిగిందంటే, అది పరోక్షనిందే.

_____ పరోక్షనింద చేయాలన్న కాంక్ష కలిగినప్పుడు, మనం మన స్వీయ తప్పిదాలను గుర్తు చేసుకోవాలి.

_____ దివ్యధర్మానికో, సమాజానికో ఒక వ్యక్తి ఏదో హానికరమైన పనిని చేస్తున్నాడని మనకు తెలిసినప్పుడు, దానిని మనం సమాజసభ్యులతో చర్చించాలి.

_____ దివ్యధర్మానికో, సమాజానికో ఒక వ్యక్తి ఏదో హానికరమైన పనిని చేస్తున్నాడని మనకు తెలిసినప్పుడు, దానిని మనం కేవలం స్థానిక ఆధ్యాత్మిక సభకు మాత్రమే తెలియచేయాలి.

_____ వివాహిత జంట మధ్య పరస్పరం రహస్యాలు ఉండకూడదు కనుక, ఇతరుల దోషాలను గురించి వారు మాట్లాడుకోవడం తప్పు కాదు.

## 9వ విభాగము

ఈ విభాగం యొక్క ఉద్దేశ్యం: ఆరంభంలోనే పేర్కొన్నట్లు, పాల్గొనేవారికి (అంటే సహయోగులందరికీ) - అనుదినమూ పవిత్ర లేఖిన భాగాలను పఠించి వాటి భావాన్ని గురించి పర్యాలోచించే అలవాటును పెంపొందించుకుని, పటిష్టపరుచుకోవడంలో- సహకరించడమే. ప్రతి ఉదయ సాయంకాలలో భగవత్ప్రవచనాల పఠనం మన ఆధ్యాత్మిక అభ్యు దయానికి హితకర మన్నది బహాఉల్లా బోధనలలో ఒకటి. ఈ విధిని నెరవేర్చడం ద్వారా మనం అందుకునే అనుగ్రహాలను ఈ క్రింది ఉల్లేఖనం మనకు గుర్తు చేస్తుంది; కనుక, దీనిని కంఠస్థం చేయమని మిమ్మల్ని ప్రోత్సహించడ మైనది.

> **"మిమ్మల్ని మీరు నా ప్రవచన పయోనిధి యందు ముంచివేసుకొనండి. తద్వారా, దానియందు నిక్షిప్తం కాబడి యున్న రహస్యాలను బహిర్గతం చేయవచ్చును, మరియు, దాని అగాధాలలో దాగియున్న వివేక మౌక్తికాలను కనుగొనవచ్చును."**[20]

ఈ భాగాన్ని ముగించడం జరిగింది కనుక, మీరు బహాఉల్లా దివ్యలేఖనాల పుస్తకా న్నొకదానిని సంపాదించి, అనుదినమూ దానిని అధ్యయనం చేయవచ్చు. ఇందుకు సంబంధించి: 'బహాఉల్లా నిగూఢ ప్రవచనములు', ఉత్తమమైన తొలి ఎంపిక అవుతుంది.

# ప్రస్తావిత గ్రంథాలు


1. Bahá'u'lláh, cited by Shoghi Effendi, *The Advent of Divine Justice* (Wilmette: Bahá'í Publishing Trust, 2006, 2018 printing), par. 39, p. 36-37.

2. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, (ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రాంతీయ బహాయి కౌన్సిల్ ప్రచురణ, 2020, 139, [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh* (Wilmette: Bahá'í Publishing Trust, 1983, 2017 printing), CXXXIX, par. 8, p. 345.]

3. బహాఉల్లా, నిగూఢ ప్రవచనములు, (ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రాంతీయ బహాయి కౌన్సిల్ ప్రచురణ, 2018, అరబ్బీ # 31 [Bahá'u'lláh, *The Hidden Words* (Wilmette: Bahá'í Publishing Trust, 2003, 2012 printing), Arabic no. 31, p. 11]

4. బహాఉల్లా, నిగూఢ ప్రవచనములు, పారశీకం # 5 [Bahá'u'lláh, *The Hidden Words*, Persian no. 5, p. 24]

5. బహాఉల్లా, నిగూఢ ప్రవచనములు, పారశీకం # 69 [Bahá'u'lláh, *The Hidden Words*, Persian no. 69, p. 46]

6. 'Abdu'l-Bahá', cited by Shoghi Effendi, *The Advent of Divine Justice,* p. 39.

7. 'Abdu'l-Bahá', cited by Shoghi Effendi, *The Advent of Divine Justice,* p. 39.

8. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #136 [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh.*, CXXXVI, par. 6, p. 336]

9. *Tablets of Bahá'u'lláh Revealed after the Kitáb-i-Aqdas* (Wilmette: Bahá'í Publishing Trust, 1988, 2005 printing), no. 9.5, p. 138.

10. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #137 [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh*, CXXXVII, par. 3, p. 338.]

11. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #132 [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh*, CXXXII, par. 5, p. 327.]

12. అబ్దుల్-బహా వీలునామా-శాసనగ్రంథము, (ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రాంతీయ బహాయి కౌన్సిల్ ప్రచురణ, 2021, పు. 24 [*Will and Testament of 'Abdu'l-Bahá* (Wilmette: Bahá'í Publishing Trust, 1944, 2013 printing) p.26.]

13. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #5 [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh*, V par. 5, p. 8.]

14. From a talk given on 16 and 17 October 1911, published in *Paris Talks: Addresses Given by 'Abdu'l-Bahá' in 1911* (Wilmette: Bahá'í Publishing Trust, 2006, 2016 printing) no.1.7, p. 6.

15. From a talk given by 'Abdu'l-Bahá' on 21 October 1911, Ibid., no. 6.7, p. 22.

16. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #125 [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh*, CXXV, par. 3, p. 300].

17. బహాఉల్లా, నిగూఢ ప్రవచనములు, అరబ్బీ # 27 [Bahá'u'lláh, *The Hidden Words*, Arabic no. 27, p. 10]

18. బహాఉల్లా, నిగూఢ ప్రవచనములు, పారశీకం # 44 [Bahá'u'lláh, *The Hidden Words*, Persian no. 44, p. 37]

19. బహాఉల్లా, నిగూఢ ప్రవచనములు, అరబ్బీ # 26 [Bahá'u'lláh, *The Hidden Words*, Arabic no. 26, p. 10]

20. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #70 [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh*, LXX, par. 2, p. 154].



# ప్రార్థన

## ఉద్దేశ్యం

ప్రార్థన ప్రాధాన్యతను సమీక్షించడం,
క్రమం తప్పకుండా ప్రార్థించే అలవాటును
పటిష్ట పరచడం.

## 1వ విభాగము

రూహి సంస్థాన శిక్షణా క్రమాలను - వాటిలో పాల్గొనే వారు సేవా పథాన పయనించడంలో తోడ్పడేందుకై ఉద్దేశించడం జరిగింది. ఆధ్యాత్మికంగానూ, మేధోపరంగానూ అభివృద్ధి చెందడం, సమాజ పరివర్తనకు తోడ్పడడం అనే ద్వివిధ లక్ష్యసాధనా స్ఫూర్తితో ప్రేరితులమై, మనం ఈ సేవాపథంలో పయనిస్తాం. మన లక్ష్యానికి సంబంధించిన ఈ రెండు అంశాలూ పరస్పరం విడదీయరానివి. ఒకానొక లేఖన భాగంలో బహాఉల్లా మనకిలా ప్రబోధిస్తున్నాడు:

**" ఓ భగవత్ప్రజలారా! మీ స్వీయవ్యవహారములయందున నిరతులు కావలదు; మానవాళి యైశ్వర్యములను పునరుద్ధరించునట్టి, మానవహృదయములనూ, ఆత్మలనూ పునీత మొనరించునట్టి దానిపై మీ యాలోచనలను నిలువనిండు."[1]**

మరొక లేఖన భాగంలో, ఆయన ఇలా స్పష్టీకరిస్తున్నాడు:

**"... నశ్వర మానవులు పూర్ణశూన్యమునుండి అస్తిత్వలోకములోని కడుగిడుటకు హేతువు - ప్రపంచశ్రేయస్సునకు పాటువడుచు, సానుకూల, సామరస్యములతో సహవసించుటయే."[2]**

మన అంతర్గత స్థితికి సంబంధించి, ఇలా ప్రకటిస్తున్నా డాయన:

**" స్వచ్ఛమగు హృదయ మొక దర్పణము ; దానిని ప్రేమ యనెడి మెరగుతో ప్రక్షాళన గావించుము; భగవంతుడు దక్క సమస్తమునుండి విడివడజేయుము. తద్వారా, సత్యసూర్యుడు భాసిల్లి అనంతారుణోదయము కావచ్చును."[3]**

ఇక, అబ్దుల్ బహా మనతో ఇలా అంటున్నాడు:

**"మీరు దివ్యానుగ్రహముల గ్రహీతలగుటకై, మీ మనస్సులు స్వచ్ఛములును, మీ యుద్దేశ్యములు నిష్కల్మషములును కావలె."[4]**

1. మన అలోచనల, వ్యవహారాల దృష్టి ఎలా ఉండాలి? ______________________

______________________________________________

______________________________________________

2. పూర్ణశూన్యం నుండి, అస్తిత్వప్రపంచంలోకి మనం ఎందు నిమిత్తమై అడుగిడినాము? ______________

______________________________________________

______________________________________________

______________________________________________

3. మన హృదయమనే దర్పణాన్ని దేనితో ప్రక్షాళన గావించాలి? ______________________

______________________________________________

4. దివ్యానుగ్రహములను ఆకర్షించే కొన్ని పరిస్థితులను పేర్కొనండి.____________________

____________________________________________

5. ఇక్కడున్న వాటిల్లో ఏది నిజం?

- ముందు నీ మేలును చూసుకొని, అటుపై ఇతరుల మేలును చూడవచ్చు.
- నీ వెప్పుడూ ఇతరులకు సహకరిస్తుంటే, నీకు నీ లక్ష్యాలు కనుమరుగౌతాయి.
- నీకు నీవే ప్రాణ మిత్రుడివి.
- నిన్ను సంతోషపెట్టే దానిని తెలుసుకోవడం ఎంతైనా ముఖ్యం.
- నీ కలలను అనుసరించు; నీకు అవి సంతోషాన్ని కలిగిస్తాయి.
- ఇతరులను నొప్పించనంత వరకూ, నీవేం చేసినా ఫరవాలేదు.
- నీవేదైనా మంచి చేస్తున్నంత వరకూ, నీ ఉద్దేశ్యాలు స్వార్థపూరితాలైనా ఫరవాలేదు.

## 2వ విభాగము

మన ద్వివిధ లక్ష్యానికి కేంద్రబిందువైన దృఢ విశ్వాసం ఏమిటంటే: మనందరినీ ఉత్కృష్టులుగానే సృజించడం జరిగిందన్నది, బహాఉల్లా ఇలా అంటున్నాడు:

> **"ఓ ఆత్మపుత్రా! నిన్ను సంపన్నునిగనే సృజియించితిని, నిన్ను నీవెందుకు పేదరికములోనికి దిగజార్చుకొనెదవు? నిన్ను ఉత్కృష్టునిగనే జేసితిని, నిన్ను నీవెందుకు హీనపరచుకొనెదవు? జ్ఞానసారము చేతనే నీకు జీవము నొసంగితిని, నన్ను వీడి వేరెవరినుండియో జ్ఞానప్రభాసము నాశింతువేల? ప్రేమ యనెడు మట్టినుండి నిన్ను మలచి తిని, మరి నీవితరులతో నిరతుడవగుదువేల? నీ దృష్టిని నీదెసకు సారించు, నేను నీలోనే మహాశక్తి యుతుడనై, అధికారపరిపూర్ణితుడనై, స్వయంజీవనుడనై యుండుట నవలోకింపవచ్చును."**[5]

క్రింది ఖాళీలను పూరించడం, ఈ ఉల్లేఖనాన్ని సమీక్షించడంలో మీకు ఉపకరిస్తుంది:

" ఓ ఆత్మపుత్రా! నిన్ను ____________ సృజియించితిని, నిన్ను నీవెందుకు ____________లోనికి ____________? నిన్ను ____________గనే జేసితిని, నిన్ను నీవెందుకు ____________? ____________ చేతనే నీకు జీవము నొసంగితిని, ____________వీడి వేరెవరినుండియో ____________ నాశింతువేల? ____________ మట్టినుండి నిన్ను ____________, మరి ____________ నిరతుడ____________? నీ ____________ నీదెసకు సారించు, నేను నీలోనే

____________________, ____________________, ____________________, ____________________యుండుట నవలోకింప వచ్చును.''

మన ఆత్మల ఉత్కృష్టతకు విధేయులమై ఉండేందుకు గాను, మన అస్తిత్వమూలము నాశ్రయించి, ఆయన నుండి జ్ఞానసిద్ధికై మనం అన్వేషించాలి. దీనిని సాధించిపెట్టగల, శక్తిమంతమైన మార్గాలలో - ప్రార్థన ఒకటి. దీనిని గురించి, దివ్యధర్మ సంరక్షకుడు షోఘి ఎఫెండీ: ''ఆధ్యాత్మిక లక్షణాల, శక్తుల సముపార్జనలతో వ్యక్తిగత, సామాజికాభ్యుదయ సాధనే దీని ప్రధానలక్ష్యం. ముందుగా సంతృప్తి పరచవలసింది మానవాత్మను. ఈ సంతృప్తిని ప్రార్థన చక్కగా కలిగించగలదు,''[6] అని వివరించాడు.

## 3వ విభాగము

భగవంతుడు సర్వజ్ఞుడు, సకల వివేకి. ఆయన మనలను సృష్టించాడు కనుక మన మనోగతమేమిటో, మనకేది ఉత్తమమో ఆయనకు తెలుసు. ఆయనకు మన ప్రార్థనల అవసరం లేదు. మరి మనమెందుకు ప్రార్థిస్తున్నట్లు?

అబ్దుల్ బహా ఇలా వచిస్తున్నాడు:

> **''సమున్నత ప్రార్థనాస్థితి యందున, మానవులు కేవలము భగవంతునియెడ ప్రేమ నిమిత్తమే ప్రార్థింతురు తప్ప, ఆయనకో, నరకమునకో భీతిల్లియూ కాదు, స్వర్లోకానుగ్రహము నాశించియూ కాదు . . . ఒక మానవు డింకొకనిని ప్రేమించినప్పుడు, ఆతనికి తన పరమప్రియుని నామమును ప్రస్తావింపక యుండుట దుస్సాధ్యము. మరి యాతడు భగవంతునే ప్రేమించినపుడు, ఆయన నామమును ప్రస్తావింపక యుండుట యింకెంతటి దుర్లభము . . . ధార్మికజీవి భగవన్నామ స్మరణ యందున దక్క యిక దేనియందునను ఆనందము నొందజాలడు.''[7]**

వేరొక ప్రశ్నకు స్పందనగా, ఇలా వివరించా డాయన:

> **''ఒక మిత్రుడింకొకనిని ప్రేమించునప్పుడు, ఆ యంశము నాతనితో నవవలె ననుకొనుట సహజమే కదా? తన ప్రేమను గురించి ఆ మిత్రునికి తెలుసునని తా నెఱిగి యున్నను తా నావిషయము నాతనికి చెప్పవలె ననుకొనడా? . . . ఎల్లరి మనోవాంఛలను భగవంతు డెఱుగు ననుట వాస్తవమే; అయినను, భగవంతుని యెడ మానవుని ప్రేమనుండి ఉద్భవిల్లు ప్రార్థనాస్ఫూర్తి స్వతస్సిద్ధ మైనది.''[8]**

1. ఈ దిగువ వాక్యాలను పూర్తి చేయండి:

   అ. ____________ ప్రార్థనా______ లో, మనం కేవలం భగవంతునియెడ ____________ నిమిత్తమే ప్రార్థిస్తాము తప్ప, ఆయనకో, ____________కో భీతిల్లీ కాదు, ____________ను ఆశించీ కాదు.

ఆ. మనం ఇంకొకరిని ____________, మన ప్రియతముని ____________ను ప్రస్తావింపక ఉండటం____________. మరి మనం ____________నే ప్రేమించినపుడు, ____________ నామాన్ని ____________ఉండటం, ఇంకెంత ____________.

ఇ. ధార్మికజీవి __________________యందున దక్క యిక దేనియందునను ____________ నొందజాలడు.

2. మనం ఎందుకు ప్రార్థిస్తాం?____________________________________________________

3. ''భగవన్నామస్మరణ'' అనే పదబంధానికి అర్థం ఏమిటి? ______________________________

4. ఇంకొకరిని ప్రేమించే వ్యక్తికి ఉండే బలమైన కాంక్ష ఏమిటి?______________________________

5. ప్రార్థనాస్ఫూర్తి ఎక్కడి నుండి కలుగుతుంది?________________________________________

## 4వ విభాగము

బహాఉల్లా వెలువరించిన ఒక ప్రార్థనలో, మనమిలా పఠిస్తాం:

**''నా ప్రార్థనను - నీ సౌందర్యమును నాకు మరగుపరచిన ముసువులను దహియించు అగ్నిని, నీ సాన్నిధ్య సాగరమునకు నడిపించు జ్యోతిని గావింపుమని . . . నిన్ను అభ్యర్థింపు చున్నాడను.''**[9]

అదే ప్రార్థనలో భగవంతుడిని మనమిలా అర్థిస్తాం:

**'' ఓ నా ప్రభూ, నా ప్రార్థనను ఒక జీవజ్జలధారను గావించుము; తద్వారా నేను నీ సార్వ భౌమత్వము విరాజిల్లునంత వరకూ మనుగడ సాగించి, నీ సమస్తలోకములలో నిన్ను స్మరియించుకొనెదను.''**[10]

1. ఏ అర్థంలో ప్రార్థన అగ్ని వంటిది? దేనిని అది దహిస్తుంది?__________________________

2. భగవంతుడిని మనకు అగుపించనీయని తెరలను కొన్నింటిని పేర్కొనండి: ____________________

3. ప్రార్థన కాంతిలా ఉండగలదా? అది మనలను ఎక్కడికి నడిపిస్తుంది?______________________

4. ప్రార్థన ఒక జీవజ్జల ధారాయంత్రం కాగలదా? అది మన ఆత్మలకు ప్రసాదించేదేమిటి?__________

## 5వ విభాగము

అబ్దుల్-బహా వెలువరించిన ఈ వాక్కులను చదివి, పర్యాలోచించండి:

**"అస్తిత్వప్రపంచమున ప్రార్థనకన్న మధురతమమైన దేదియును లేదు. మానవుడు ప్రార్థనా స్థితి యందు జీవింపవలె. ప్రార్థనాపూర్వకము, అభ్యర్థనాయుతము నగు స్థితి శుభతరస్థితి. ప్రార్థన భగవంతునితో సంభాషణము. సమున్నత సాధనయేని, సుమధురస్థితియేని భగవంతునితో సంభాషణమే దక్క వేరొండు కాదు. అది యాధ్యాత్మికతను సృష్టించి, జాగరూకతను, ఉదాత్తానుభూతులను కలుగజేసి, దివ్యలోక నవ్యాకర్షణముల నేర్పరచి, సమున్నత జ్ఞానసంబంధిత మృదుభావనలను కలుగజేయును."**[11]

1. అస్తిత్వప్రపంచంలో మధురతమమైన స్థితి ఏమిటి? ______________________

2. "ప్రార్థనాస్థితి" అనే పదబంధానికి అర్థమేమిటి? ______________________

3. ప్రార్థన సృష్టించే, కలుగజేసే లక్షణాలను కొన్నింటిని పేర్కొనండి.______________________

4. ఈ కొన్ని విభాగాలలోనూ మీరు అధ్యయనం చేసి ఉన్న ఉల్లేఖనాలను పునస్సమీక్షించి, ప్రార్థన యొక్క స్వభావాన్ని గురించి ఐదు పదబంధాలను వ్రాయండి.

- ప్రార్థన ______________________________

- ప్రార్థన ______________________________

- ప్రార్థన ______________________________

- ప్రార్థన ______________________________

- ప్రార్థన ______________________________

## 6వ విభాగము

బహాఉల్లా వెలువరించిన ఈ వాక్కులను చదివి, వాటిని పర్యాలోచన చేయండి :

**''ఓ నా సేవకుడా, నీ వందుకొనిన దైవసూక్తులను, ఆయనకు చేరువయైనవారాలపించిన యటుల, నీ స్వరమాధుర్యము నీ యాత్మ నుత్తేజపరచి సకలజన హృదయముల నాకట్టు కొనునటుల యాలపింపుము. భగవదావిష్కృతసూక్తుల నెవ్వడేని తన యేకాంతకక్ష్య యందున శ్రావ్యముగ పఠియించెనేని, ఆతడి ముఖతః వెలువడిన పదసౌరభములను, సర్వశక్తి యుతుని సువిస్తృత పరివ్యాపిత దూతలు సుదూరప్రాంతములకు పరివ్యాపనమొనరించి, ధార్మిక హృదయము లను స్పందింపజేయుదురు. తొలుత వాటి ప్రభావము నాతడు గ్రహియింపకున్నను, తన్మూలమున యాతడి కనుగ్రహీతమైన కారుణ్యస్వభావము తన ప్రభావము నాతడి యాత్మపై తక్షణమో, తదుపరియో ప్రదర్శించును. విజ్ఞతకును, అధికారమునకును మూలమూర్తియైన భగవంతుని యిచ్ఛానుసార మాయన దివ్యావిష్కరణ మర్మము లివ్విధముగ నావిష్కృ తములైనవి.''**[12]

1. ''ఆలపింపుము'' అనే మాటకు అర్థం ఏమిటి? ______________________________

______________________________

2. దైవసూక్తులను మనం ఎలా ఆలపించాలి? ______________________________

______________________________

______________________________

______________________________

3. ''పఠియింపుము'' అనే మాటకు అర్థం ఏమిటి? ______________________________

______________________________

4. ''పరివ్యాపన మొనరించి,'' అనే పదబంధానికి అర్థం ఏమిటి? ______________________________

______________________________

5. మన స్వరమాధుర్యం మన ఆత్మలపై చూపే ప్రభావం ఏమిటి?________________________

________________________________________________________________

6. మన స్వర మాధుర్యం ఇతరుల హృదయాలపై చూపే ప్రభావం ఏమిటి?______________________

________________________________________________________________

## 7వ విభాగము

బహాఉల్లా వెలువరించిన ఒక ప్రార్థనలోని ఈ రెండు భాగాలను మీరు కంఠస్థం చేయవచ్చును:

**"ఓ దేవా, నా దేవా! నా యాశలను, నా చేష్టలను పరిగణన సేయవలదు, విశేషించి - స్వర్గము లను, భువిని యావరించుకొనియున్న నీ యిచ్ఛను గణియింపుము. సమస్త దేశాధీశుడ వగు ఓ దేవా! నీ మహాఘననామ ప్రమాణముగ, నీ వపేక్షించిన దానినే నే నపేక్షించినాడను, నీవు ప్రేమింపుచున్నదానినే ప్రేమింపుచున్నాడను."**[13]

**"నీ సామీప్యతాస్వర్గము నధిరోహింప నీకు చేఁటువయైన వారి ప్రస్తుతి కైనను, నీ ద్వారకవాటము దటిజేర సమర్పితులైన వారి హృదయ విహంగముల కైనను అందరానంతటి మహోన్నతుడ వీవు. నీవు సమస్త సద్గుణములకన్నను పునీతుడవని, సకల నామములకన్నను పవిత్రుడవని సాక్ష్యము నిత్తును. సర్వోన్నతుడవు, సకల విఖ్యాతుడవు నగు నీవు వినా అన్యదైవతము లేదు."**[14]

## 8వ విభాగము

అబ్దుల్-బహా ఇలా చెబుతున్నాడు:

**"భగవంతుని ప్రార్థించుటయు, ఆయన సాహాయ్యము నాశించుటయు, ఆయన తోడ్పాటు నభ్యర్థించి, వేడుకొనుటయును సేవకునకు సముచితము. సేవాస్థాయి అటులుండును, ప్రభు డిక తన పూర్ణవిజ్ఞత కనుగుణముగ, తా నాశించిన దాని నాదేశించును."**[15]

ఇంకా ఇలా వివరిస్తున్నాడాయన:

**"ఆధిపత్యమున్నది ఆత్మకు, ఆధ్యాత్మిక ప్రభావమున్నది ప్రార్థనకు. అందుకే ప్రార్థిస్తాం మనం: 'ఓ దేవా! ఈ వ్యాధితునికి స్వాస్థ్యము ని' మ్మని. బహుశః, భగవంతుడు స్పందించవచ్చు. ప్రార్థించేవా రెవరన్నది ప్రధానమా? ప్రార్థన అత్యవసరమైన దైనప్పుడు, ప్రతి సేవకుని ప్రార్థనకూ భగవంతుడు స్పందింప గలడు. అపారము, అపరిమిత మాయన కరుణ. ఆయన తన సమస్త సేవకుల ప్రార్థనలకు స్పందిస్తాడు. ఈ మొక్క ప్రార్థనకు బదులిస్తా డాయన. ఈ మొక్క ఆర్తితో : 'ఓ దేవా! నాకు వర్షము ననుగ్రహింపు', మని ప్రార్థిస్తుంది. ప్రార్థనకు**

**భగవంతుడు స్పందిస్తాడు, మొక్క యెదుగుతుంది. భగవంతుడు యెవరికైనా ప్రత్యుత్తర మిస్తాడు.''**[16]

మన అవసరాలను తీర్చమని ప్రార్థనలలో మనం భగవంతుడిని వేడుకోవడం సహజం. అలా మనం, మన ఆరోగ్యం కోసం, మన ప్రియమైన వారి ఆరోగ్యం కోసం ప్రార్థిస్తాం; మన కుటుంబాల ఆధ్యాత్మిక, భౌతిక పురోగతికి ప్రార్థిస్తాం; మార్గదర్శనం కోసం ప్రార్థిస్తాం. శక్తిని, విశ్వాసాన్ని, సేవాపథంలో అనుగ్రహాన్ని అర్థిస్తాం. అయితే, భగవంతుడిని ప్రార్థించే క్రమంలో, జీవితంలో మన లక్ష్యం : దైవేచ్ఛతో మన ఇచ్ఛను అనుసంధానించడమే నని మనం గుర్తుంచుకోవాలి. అందుచేత, ఆయన అభీష్టం నెరవేరాలని ప్రార్థించాలి; అందుకు ఒడంబడేందుకు సిద్ధం కావాలి. అబ్దుల్-బహా వెలువరించిన ఈ వాక్కులను మీరు మనస్సులో ఉంచుకున్నట్లైతే, మీకివి సర్వదా ఆనంద, అభయప్రదాయినులుగా ఉపకరిస్తాయి:

> **'' ఓయీ భగవద్దిశాముఖుడా! నీ నేత్రాలను ఇతరములగు సర్వవస్తువులకును మూసివైచి, సర్వోదారుని రాజ్యము దెసకు వాటిని వివృతమొనరించు. ఏది వలసినను నీవు ఆయననే అర్థించు; దేని నాశించినను ఆయననుండియే ఆశించు. ఆయన ఒక్కచూపుతో నూరు వేల ఆశయముల ననుగ్రహిస్తాడు, ఒక్కదృష్టితో శతసహస్ర అసాధ్యవ్యాధులను శమింపచేస్తాడు, వీక్షణ మాత్రాన ప్రతి గాయానికీ లేపనాన్ని అనుగ్రహిస్తాడు, ఒక్కశిరఃకంపంతో హృదయాలకు సంక్షోభపు సంకెలల నుండి స్వేచ్ఛను కలిగిస్తాడు. ఆయన తానొనర్చునదే యొనర్చును, మన కిక మార్గాంతర మేమున్నది? ఆయన తన అభీష్టాన్ని నెరవేర్చుకుంటాడు, తన అభిప్రీతిని నిర్దేశిస్తాడు. ఇక, వినయంతో నీ శిరస్సును వినమ్రము చేయుట, సర్వోదార్య ప్రభునిలో నీ విశ్వాసము నుంచుట నీకెంతయేని సముచితములు.''**[17]

## 9వ విభాగము

ఇప్పటి వరకూ మనం అధ్యయనం చేసిన ప్రతి అంశాన్నీ బట్టి చూడగా, ప్రార్థనతో భగవంతుడిని ఆశ్రయించడం ఆధ్యాత్మిక జీవితానికి అత్యంతావశ్యక మన్నది సుస్పష్టం. ఉదయం నిద్ర నుండి లేవగానే, రాత్రి నిద్రకు ఉపక్రమించే ముందు భగవంతుడిని ప్రార్థించడం ఎంత మధురంగా ఉంటుందని! ప్రతి రోజూ ప్రార్థనకు మనం వెచ్చించే సమయమూ, మనం చేసే ప్రార్థనల సంఖ్యా మన అవసరాల మీదా, మన ఆధ్యాత్మిక పిపాస పైనా ఆధారపడి ఉంటాయి. బహాఉల్లా, బాబ్, అబ్దుల్ బహాలు వెలువరించిన అనేకానేక ప్రార్థనల నుండి ప్రతి సందర్భానికీ సముచితమైన దానిని మనం ఎంచుకోగలం. అయితే బహాఉల్లా మూడు దైనందిన అనివార్య ప్రార్థనలను కూడా వెలువరించాడు. షోఘి ఎఫెండీ ఇలా వివరిస్తున్నాడు:

> **'' అనివార్య ప్రార్థనలు లెక్కకు మూడు. ప్రతి ఇరవై నాలుగు గంటలకొకసారి మధ్యాహ్న సమయంలో పఠించవలసిన లఘు అనివార్య ప్రార్థన ఏకవాక్య సమన్వితం. 'తాను దక్క వేరొండు దైవము లేడనుటకు భగవంతుడే సాక్షి,' అంటూ ఆరంభమయ్యే మధ్యమ అనివార్య ప్రార్థనను రోజులో మూడు పర్యాయాలు - ఉదయ, మధ్యాహ్న, సాయం సమయాలలో -**

**పఠించాలి. ఈ ప్రార్థనను అనుసరించి కొన్ని భౌతిక, శారీరక భంగిమలుంటాయి ఇక, ఈ మూడింటి లోనూ అత్యంత విస్తృతమైన సుదీర్ఘ అనివార్య ప్రార్థనను ప్రతి ఇరవై నాలుగు గంటల కొకసారి, మనకు ఎప్పుడు పఠించాలనిపిస్తే అప్పుడు పఠించవచ్చు.**

**"ఈ మూడు ప్రార్థనలలో దేనినైనా సరే ఎంచుకుని పఠించే పరిపూర్ణ స్వేచ్ఛ విశ్వాసికి ఉన్నది. అయితే, వాటిలో దేనినైనా సరే, దానికి అనుసంధానమై ఉన్న నిర్దిష్టసూచనల ప్రకారం చేయడం తప్పని సరి."**[18]

ఇంకా ఆయన ఏం చెబుతున్నాడంటే:

**"బాధానివారణ ప్రార్థన, అహమద్ ఫలకం వంటి మరికొన్ని ప్రత్యేక ప్రార్థనలతో పాటుగా ఈ అనివార్య ప్రార్థనలకు సైతం బహాఉల్లా విశేషశక్తినీ, ప్రాధాన్యతనూ అనుగ్రహించడం జరిగింది. కనుక, వాటిని ఆ విధంగానే పరిగణించాలి. విశ్వాసులు వాటిని - వాటిద్వారా తాము భగవంతునితో మరింత సన్నిహిత మనోభాషణంలోకి ప్రవేశించి, ఆయన ధార్మికనియమాలతోనూ, ఉపదేశాలతోనూ గుర్తింపును పొంద గలమన్న సుస్థిర విశ్వాసంతోనూ, నమ్మికతోనూ పఠించాలి."**[19]

బహాఉల్లా వెలువరించిన అనివార్య ప్రార్థనలు మూడింటినీ వ్యక్తిగతంగానే చేయడం జరుగుతుంది. ఇంకేదో సాంప్రదాయంలో మాదిరిగా - దైనందిన అనివార్య ప్రార్థనను సాముహిక ప్రార్థనగా చేసే విధానమేదీ బహాయి దివ్యధర్మంలో లేదు. దివంగతుల నిమిత్తమై చేసే ప్రార్థన మాత్రమే బహాయి శాసనం విధించిన ఏకైక సామూహిక ప్రార్థన; ఖననానికి ముందుగా, ఆ సమయంలో అక్కడ ఉన్న వారిలో ఒకరు దానిని పఠిస్తూ ఉండగా, మిగతావారంతా, మౌనంగా నిలిచి ఉంటారు.

1. "అనివార్య" అనే పదానికి అర్థం ఏమిటి? ______________________________

______________________________________________________

2. బహాఉల్లా ఎన్ని అనివార్య ప్రార్థనలను వెలువరించాడు? ______________________

______________________________________________________

3. మనం ప్రతి రోజూ మూడు ప్రార్థనలనూ చేయవలసిందేనా? ____________________

4. మనం సుదీర్ఘ అనివార్య ప్రార్థనను ఎంచుకున్నట్లైతే, దానిని రోజుకు ఎన్ని సార్లు చేయవలసి ఉంటుంది?

______________________________________________________

5. మధ్యమ అనివార్య ప్రార్థనను ఎంచుకున్నట్లైతే, ఎన్ని సార్లు చేయవలసి ఉంటుంది? __________

6. లఘు అనివార్య ప్రార్థనను ఎంచుకున్నట్లైతే, ఎన్ని సార్లు చేయాలి? ____________________

7. విశేషశక్తితో కూడిన ప్రార్థనలను కొన్నింటిని పేర్కొనండి. ______________________________

______________________________

______________________________

8. మీరు ఇంతవరకూ ఈ ప్రార్థనను కంఠస్థం చేసి ఉండకపోతే, ఇప్పుడు చేయండి:

**"ఓ దేవా ! నిన్నరయుటకు, నిన్నారాధించుటకు నన్ను సృజియించితివి; అందుకు నేనే సాక్షి. నీ శక్తి కిని, నా యశక్తతకును, నీ కలిమికిని, నా లేమికిని సాక్ష్యము నిత్తు నీక్షణాన.**

**"ఆపత్సహాయకుడవు, స్వయమాధారుడవు అయిన నీవు తప్ప అన్యదైవము లేదు."** [20]

9. ఈ ప్రార్థనలో మనం దేనికి సాక్ష్యాన్ని వహిస్తున్నాం? ______________________________

______________________________

______________________________

______________________________

## 10వ విభాగము

అనివార్య ప్రార్థనా శాసనానికి విధేయతను వహించడం ద్వారా మనం అందుకునే ఆశీస్సులకూ, అన్య ప్రార్థనలను వ్యక్తిగతంగా చేయడం ద్వారా పొందే ఆధ్యాత్మిక పరిపోషణకూ తోడుగా చిన్న, పెద్ద సమావేశాలలో ఆలపించబడే ప్రార్థనలను ఆలకించినప్పుడు మన ఆత్మలు ఉత్తేజితా లౌతాయని మనం గుర్తుంచుకోవాలి. బహాఉల్లా మనకిలా ప్రవచిస్తున్నాడు:

**"మీరు సంఘటితముగ సమావేశమై కరుణాన్వితుని యావిష్కృత సూక్తులను మహదానందముతోనూ, మైత్రీభావముతోనూ పఠియింపుడు. అట్లొనరించుటచే యథార్థజ్ఞానద్వారములు మీ యంతరంగములకు వివృతం గావింపబడును. మీ యాత్మలకు స్థైర్యము చేకూరును, మీ హృదయములు జ్యోతిర్మయములై, ఆనందప్రపూరితములైన అనుభూతిని మీరు పొందెదరు."** [21]

ప్రపంచవ్యాప్తంగా, మిత్రులూ, పొరుగువారూ ఏకస్థులై భగవంతునితో మనోభాషణ గావించేందుకై సమావేశమయ్యే భక్తి సమావేశాలు వేలసంఖ్యలో జరుగుతున్నాయని తెలిసి మనందరికీ మహదానందం కలుగుతుంది. విశ్వన్యాయ మందిరం ఇలా వ్రాయడం జరిగింది:

**"ఆధ్యాత్మిక సమావేశాలనేవి - ఏ వ్యక్తి అయినా ప్రవేశించి, దివ్యపరిమళాలను ఆఘ్రాణించి, ప్రార్థనామాధుర్యాన్ని ఆస్వాదించి, సృజనాత్మక వచనాన్ని ధ్యానించి, స్ఫూర్తి అనబడే రెక్కల పైకి సముద్ధరింపబడి, పరమప్రియునితో పరిభాషించ గలిగే సందర్భాలు. ప్రత్యేకించి అటువంటి సమయాల్లో సహజంగా చోటు చేసుకునేవీ, ఆధ్యాత్మికంగా మహోన్నతి నొందినవీ,**

**'మానవ హృదయనగరి' తెరువబడేవీ - అయిన చర్చలలో మైత్రికీ, ఉమ్మడి కార్యక్రమా నికీ సంబంధించిన భావనలు ఉత్పన్నం కాబడతాయి.''**[22]

ప్రార్థనకు ఉద్యుక్తులం కావాలని మనకు అనిపించినప్పుడు, పాపంచికాంశాలనుండి మన మనస్సులను ప్రక్షాళన గావించుకునేందుకు క్షణకాలం పాటు మౌనంగా ఆగుతాం. ప్రార్థిస్తున్నప్పుడు, మన ఆలోచనలను భగవంతుని మీద కేంద్రీకరిస్తాం. ప్రార్థనలను ఆలపించిన అనంతరం, కొంతసేపు మౌనంగా ఉండిపోతాం; వెంటనే వేరొక పనికి ఉపక్రమించం. ఏ సమావేశంలోనైనా, ఇతరులు ఆలపించే ప్రార్థనలను ఆలకించే సమయంలోనూ మనం చేసేది అదే. అటువంటి సందర్భాలలో, ఆయా వచనాలను శ్రద్ధగా అనుసరిస్తూ, వాటిని ఆలపిస్తున్నది మనమే నన్నట్లు ప్రార్థనాపూర్వక వైఖరిని కొనసాగిస్తాం.

1. భగవద్వచనములను ఆలపిస్తున్నప్పుడు మనం ఎటువంటి స్ఫూర్తితో సమావేశమౌతాం? ____________

______________________________________________

______________________________________________

2. భగవద్వచనములను ఆలపించేందుకై జరిగే మన సమావేశం యొక్క ప్రభావం ఎలా ఉంటుంది?

______________________________________________

______________________________________________

______________________________________________

3. భక్తి సమావేశాలు ఏ వ్యక్తి అయినా

- ______________,
- ______________________________,
- ______________________________,
- ______________________________,
- ____________________________________________,
- ____________________________________సందర్భాలు.

4. భక్తి సమావేశాలలో ఎటువంటి భావనలు కలుగుతాయి? ______________________

______________________________________________

5. భక్తి సమావేశాలలో సహజంగా చోటుచేసుకునే ఉత్తేజకర ఆధ్యాత్మిక సంభాషణల ప్రభావం ఎలా ఉంటుంది? ________________________________

______________________________________________

6. ఏకాంతంగా ప్రార్థన చేసుకుంటున్నప్పుడైనా, ఒక సమావేశంలో ప్రార్థన జరుగుతున్నప్పుడైనా మనం ప్రదర్శించవలసిన గౌరవపూర్వక వైఖరిని గురించి కొన్ని మాటలను వ్రాయండి.

## 11వ విభాగము

ఈ పుస్తకం యొక్క మొదటి భాగం అనుదినమూ దివ్యలేఖన భాగాలను పఠించి, వాటి భావాన్ని గురించి పర్యాలోచించే అలవాటుపై కేంద్రీకృతమై ఉన్నది. ఇక్కడ మీరు - ప్రార్థన ప్రాధాన్యతను సమీక్షించారు; తత్పర్యవసానంగా, అనుదినమూ ప్రార్థించే అలవాటును పటిష్టపరచుకున్నారు. మునుపటి విభాగం, సామాజిక ఆరాధన ప్రాధాన్యతను మీ దృష్టికి తీసుకువచ్చింది. ఇంత వరకూ మీరు అధ్యయనం చేసినదంతా, మీకు ఇష్టమైతే, సేవాపథంలో తొలి కార్యక్రమమైన ''భక్తి సమావేశా'' నికి ఆతిధ్యానిచ్చేలా మిమ్మల్ని సంసిద్ధం చేసింది.

తొలి అడుగుగా, మీరు- కొన్ని ప్రార్థనలను కంఠస్థం చేసి, వాటిని కొందరు మిత్రులతో పంచుకునే అవకాశాన్ని కల్పించుకోవాలని ఆశించవచ్చు. అదే సమయంలో, మీ సమాజంలో జరిగే భక్తి సమావేశం కనీసం ఒక్కదానికైనా హాజరై, ఔత్సాహిక ప్రోత్సాహకునిగా పరిగణను పొందేలా చూసుకోవాలి. ఇక చివరికి, ప్రార్థనా, సాహచర్యాల నిమిత్తమై క్రమం తప్పకుండా సమావేశమౌతుండేలా, మీ స్నేహితులను, కుటుంబసభ్యులను, ఇరుగు పొరుగును ఆహ్వానించి, ఒక భక్తి సమావేశాన్ని నిర్వహించాలని మీకే అనిపించవచ్చు. ఈ శిక్షణాక్రమంలో పాల్గొనే ఇద్దరు ముగ్గురు సహయోగులు కలిసి అటువంటి భక్తి సమావేశం ఒక దానిని ఆరంభించడం అసాధారణమేమీ కాదు.

మీరు ఊహిస్తున్నట్లు, భక్తి సమావేశాన్ని ఎలా నిర్వహించాలన్న దానికి, ఎలాంటి నిర్దిష్ట సూత్రాలూ లేవు. అయితే, అది - ఒక విశిష్టమైన ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రార్థనలను అర్పించే, దివ్యలేఖన భాగాలను పఠించే, ఉత్తేజకరమైన సంభాషణలు చోటుచేసుకునే మిత్రసమాగమం అన్నది మాత్రం స్పష్టం. భక్తి సమావేశాలకు అతిధ్యాన్నివ్వడ మన్న నేపథ్యంలో, ఇక్కడ ఉన్న భావనలలో ఒక్కొక్కదానిని గురించి మీరు కొన్ని మాటలను చెప్పగలరా?

సాదరంగా, ప్రేమపూర్వకంగా ఆహ్వానించడం____________________

సానుకూల వాతావరణాన్ని కల్పించడం________________________________________

గౌరవభావపూర్వక వాతావరణాన్ని కొనసాగించడం________________________________

ఆహ్లాదపూరిత సాహచర్యానికి తోడ్పడటం ________________________________________

ఆధ్యాత్మికంగా ఉత్తేజాన్ని కలిగించే సంభాషణ (చర్చ) ను ప్రోత్సహించడం______________________

## ప్రస్తావిత గ్రంథాలు


1. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, (ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రాంతీయ బహాయి కౌన్సిల్ ప్రచురణ, 2020, 43, [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh* (Wilmette: Bahá'í Publishing Trust, 1983, 2017 printing), XLIII, par. 4, p. 105.]

2. Bahá'u'lláh, in *Trustworthiness: A Compilation of Extracts from the Bahá'í Writings,* compiled by the Research Department of the Universal House of Justice (London: Bahá'í Publishing Trust, 1987), no. 21, p. 5.

3. *The Call of the Divine Beloved: Selected Mystical Works of Bahá'u'lláh* (Haifa: Bahá'í World Centre, 2018), no. 2.43, p. 31.

4. From a talk given on 5 May 1912, published in *The Promulgation of Universal Peace: Talks Delivered by 'Abdu'l-Bahá during His Visit to the United States and Canada in 1912* (Wilmette: Bahá'í Publishing, 2012) p. 127.

5. బహాఉల్లా, నిగూఢ ప్రవచనములు, (ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రాంతీయ బహాయి కౌన్సిల్ ప్రచురణ, 2018, అరబ్బీ # 13 [Bahá'u'lláh, *The Hidden Words* (Wilmette: Bahá'í Publishing Trust, 2003, 2012 printing), Arabi no. 13, pp. 6-7]

6. From a letter dated 8 December 1935 written on behalf of Shoghi Effendi, published in *Prayer and Devotional Life: A Compilation of Extracts from the Writings of Bahá'u'lláh, the Báb, and 'Abdu'l Bahá and Letters of Shoghi Effendi and the Univesal House of Justice*, compiled by the Research Department of the Universal House of Justice (Wilmette: Bahá'í Publishing, 2019) no. 71, p. 31

7. Words of 'Abdu'l-Bahá, cited by J. E. Esslemont, *Bahá'u'lláh,and the New Era: An Introduction to the Bahá'í Faith* (Wilmette: Bahá'í Publishing, 2006, 2017 printing), p. 106.

8. Ibid.

9. Bahá'u'lláh, *in Bahá'í Prayers: A Selection of Prayers Revealed by Bahá'u'lláh, the Báb, and 'Abdu'l Bahá* (Wilmette: Bahá'í Publishing Trust, 2002, 2017 printing), pp. 7-8.

10. Ibid., p. 9.

11. Words of 'Abdu'l-Bahá, cited in *Star of the West. vp;/8, no. 4 (17 May 1917)*, p. 41.

12. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #132 [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh*, CXXXVI, par. 2, p. 334. (also in *Bahá'í Prayers,* p. iii)]

13. Bahá'u'lláh, *in Bahá'í Prayers,* pp. 8-9.

14. Bahá'u'lláh, *in Bahá'í Prayers,* p. 12.

15. 'Abdu'l-Bahá, in *Prayer and Devotional Life*, no. 24, p. 7.

16. From a talk given by 'Abdu'l-Bahá' on 5 August 1912, published in *The Promulgation of Universal Peace,* p. 345.

17. *Selections from the Writings of 'Abdu'l-Bahá* (Wilmette: Bahá'í Publishing, 2015 printing), no. 22.1, pp. 75-76.

18. From a letter dated 10 January 1936 written on behalf of Shoghi Effendi, published in *Prayer and Devotional Life*, no. 61, p. 25.

19. From a letter dated 10 January 1936 written on behalf of Shoghi Effendi, quoted in *Bahá'í Prayers,* p. 301.

20. Bahá'u'lláh, *in Bahá'í Prayers,* p. 4.

21. Bahá'u'lláh, in *Prayer and Devotional Life,* no. 68, p. 29.

22. From a message dated 29 December 2015, published in Framework for Action: Selected Messages of the Universal House of Justice and Supplementary Material, 2006-2016 (West Palm Beach: Palabra Publications, 2017), no. 35-49, p. 232.



# జీవితము - మరణము

## ఉద్దేశ్యం

జీవితమంటే ఈ ప్రాపంచిక పరిణామాలూ,
అవకాశాలూ మాత్రమే కాదనీ,
దాని నిజమైన ప్రాధాన్యత
ఆత్మాభివృద్ధిలోనే ఉందనీ
గ్రహించడం.

## 1వ విభాగము

పదార్థానికీ, భౌతిక ప్రపంచానికీ అతీతమైనది ఆత్మ. తన ఒకానొక ఉపన్యాసంలో అబ్దుల్-బహా ఇలా వివరించాడు:

> **"ఈ భౌతిక దేహములు అణు సమ్మిళితములు; ఈ అణువులు విడిపోనారంభింపగనే, క్రుళ్ళి పోవడం మొదలవుతుంది. అపుడు మృత్యువని మనం వ్యవహరించేది సంభవిస్తుంది...**
>
> **" ఆత్మ విషయ మందుకు భిన్నము. ఆత్మ ధాతుసమ్మేళనమూ కాదు, అనేకాణువుల నిర్మితమూ కాదు. అది ఒక అవిభాజ్య పదార్థమూలము, కావున, అది అమరము. అది పూర్తిగా భౌతిక సృష్ట్యేతరము; అది శాశ్వతము."**[1]

1. "సమ్మిళితము" అనగా అర్థమేమిటి? ____________________

2. ఆత్మలు భౌతిక దేహముల/వస్తువులవలె వివిధ ధాతువుల సమ్మిళితములా?____________

3. మానవాత్మ భౌతిక అస్తిత్వమా? ____________________

## 2వ విభాగము

దివ్యధర్మ సంరక్షకుని పక్షాన వ్రాయబడినన లేఖ ఒకటి : " గర్భధారణతో మానవాత్మ అస్తిత్వములోకి వస్తుం,"[2] దని తెలియచేస్తున్నది. "గర్భధారణ" కు గల అర్థాన్ని గురించిన ఒక ప్రశ్నకు స్పందనగా విశ్వన్యాయ మందిరం ఇలా అంటున్నది:

> **" 'గర్భధారణ'గా వర్ణించినదాని జీవసంబంధమైన సమయ, సందర్భాల స్వభావాన్ని గురించి ఖచ్చితంగా నిర్వచించేది ఏదీ బహాయి దివ్యలేఖనాలలో కానరాలేదు.ఆ పదము వైద్య పరిభాషలో కూడా అస్పష్టంగానే కానవస్తున్నది. అది వాస్తవానికి, ఫలదీకరణము అను పదముతో ఏకీభవిస్తుందని ఒక భావన; అది ఫలదీకరణము అమరికననుసరించి సంభవించి గర్భముతో ఆరంభమవుతుందనేది మరొకటి. ఆ విధంగా భౌతిక దేహంతో ఆత్మ ఎప్పుడు సహగమనం చెందుతుందో తెలుసుకోవడం సాధ్యం కాకపోవచ్చు; అటువంటి ప్రశ్నలు ఆధ్యాత్మిక ప్రపంచ మర్మాలకూ, ఆత్మ స్వభావానికీ సంబంధించినవి కనుక మానవ తలంపు నకూ, శోధనకూ అపరిష్కృతాలే కావచ్చు."**[3]

1. మానవాత్మ అస్తిత్వంలోకి ఎప్పుడు వస్తుంది?____________________

____________________

2. "గర్భధారణ" అనే పదం, ఖచ్చితమైన జీవసంబంధ సమయాన్ని వివరిస్తుందా?____________

## 3వ విభాగము

ఆత్మ, శరీరము - వీటి సంబంధము భౌతికమైనది కాదు; ఆత్మ శరీరములోకి ప్రవేశించడమో, వీడి పోవడమో, భౌతిక ప్రదేశము నాక్రమించడమో చేయదు. దేహముతో దాని సంబంధము - కాంతికి, తనను ప్రతిబింబించే దర్పణముతో ఉండేలాంటిది. దర్పణములో కనిపించే కాంతి దానిలో ఉండదు. అదే విధంగా, ఆత్మ శరీరములోనూ ఉండదు. అబ్దుల్-బహా సూచిస్తున్నట్లుగా:

> **" చిదాత్మ లేదా మానవాత్మ, ఈ దేహముతో అవినాభావ సంబంధమును కలిగియుండదు. --అనగా అది అందులోకి ప్రవేశించదు; సంశ్లేష ప్రవేశములు దేహముల లక్షణములు కాగా చిదాత్మ వీటన్నింటికీ అతీతంగా పావనమైనది. అది ఈ దేహముతో వసియించుటకుగాను, ఇందులో ఎప్పటికినీ ప్రవేశింపదు. దీనిని పరిత్యజించిన మీదట దీనికి మరొక ఆవాస మవసర ముండదు... దేహమునకు ఆత్మకు గల సంబంధము ఈ దీపమునకు దర్పణమునకు మధ్యగల సంబంధము వంటిదే. దర్పణమునకు మెఱుగుపెట్టి, ప్రక్షాళిస్తే, అందులో దీపకాంతి అగుపించును, మరి దర్పణము పగిలినా, ధూళిచేత మసకబారినా కాంతి కనిపించదు."[4]**

1. దిగువ వాక్యాలలోని ఖాళీలను పూరింపుడు.

    అ. చిదాత్మ లేదా ________________ ఈ దేహముతో ______________ సంబంధమును కలిగి యుండదు.

    ఆ. చిదాత్మ లేదా ____________________________ దేహ ప్రవేశమెప్పుడూ చేయదు. సంశ్లేష ప్రవేశములు _____________ కాగా ___________________________ చిదాత్మ ______________________________________________

    ఇ. చిదాత్మ దేహములోకి ఎపుడూ ____________________________ దీనిని పరిత్యజించిన మీదట దానికి మరొక ________________________________________

    ఈ. దేహమునకు ఆత్మకుగల సంబంధము _______________________________ _____________________________ లకు మధ్య గల సంబంధము వంటిదే.

    ఉ. దర్పణమునకు మెరుగుపెట్టి ప్రక్షాళిస్తే అందున _____________________ అగుపించును.

    ఊ. మరి దర్పణము పగిలినా, ధూళిచేత మసక బారినా ______________________________

2. మనమింతవరకు అధ్యయనం చేసిన దాని ఆధారంగా క్రిందివి సత్యమేనేమో నిర్ణయించండి.

    ______ ఆత్మ భౌతిక ప్రపంచానికి చెందినది కాదు.

    ______ ఆత్మ దేహములో ఉంటుంది.

______ ఆత్మకు యజమాని దేహమే.

______ ఆత్మ అమరము.

______ వ్యక్తి జీవితం – పిండములో ఆత్మ జతగూడటంతో ఆరంభమౌతుంది.

______ వ్యక్తి ఈ ప్రపంచములో జన్మించడంతోనే జీవితం మొదలౌతుంది.

______ మనిషి భౌతిక మనుగడ మరణాంతరం కొనసాగుతుంది.

______ జీవితమంటే మనకు ప్రతిరోజూ సంభవించే సంఘటనలే.

3. ఆత్మకూ, దేహమునకూ మధ్యన ఉండే సంబంధాన్ని వివరించేందుకు కాంతి, దర్పణముల ప్రతీకను ఉపయోగించండి. ______

## 4వ విభాగము

ఆత్మకూ, శరీరానికీ మధ్య ఒక ప్రత్యేకమైన అనుబంధం ఉంది; ఈ రెండూ కలిసే మానవుడు రూపుదిద్దుకున్నాడు. ఈ అనుబంధం ఐహిక జీవితం కొనసాగినంత వరకూ మాత్రమే నిలిచి ఉంటుంది. వాటి మధ్యన సాహచర్యం ముగిసిపోవడంతోనే, దేని మూలస్థానానికి అది-- అంటే శరీరం ధూళి ప్రపంచానికీ, ఆత్మ తన పురోగమనాన్ని కొనసాగించే భగవంతుని ఆధ్యాత్మిక ప్రపంచాలకూ - మరలిపోవడం జరుగుతుంది. అబ్దుల్-బహా ఇలా పేర్కొంటున్నాడు:

> **''మానవాత్మ కారంభము తప్ప అంతములేదు: అది శాశ్వతముగా నుండును.''**[5]

తన ఉపన్యాసాలలో ఒకచోట, ఇలా స్పష్టీకరిస్తున్నా డాయన:

> **'' ఆత్మకు దేహము అవసరంలేదు కాని దేహానికి ఆత్మకావాలి, లేనిచో దాని మనుగడ కొనసాగదు. ఆత్మ దేహము లేకుండా జీవింపగలదు. కాని ఆత్మలేకుంటే దేహము మరణిస్తుంది. ''**[6]

ఇక, దివ్యధర్మ సంరక్షకుడు ఇలా వివరిస్తున్నాడు:

> **'' మానవుని ఆత్మకు సంబంధించి: బహాయి లేఖనముల ననుసరించి పిండోత్పత్తితో మానవాత్మ ఆరంభమై వృద్ధిచెందుతూ, దేహము నుండి దాని విడుదల తర్వాత అనంతాస్తిత్వ దశలను దాటుతుంది. ఆ విధంగా దాని పురోగతి అనంతము.''**[7]

1. పై ఉల్లేఖనములను దృష్టిలో ఉంచుకుని, క్రింది ప్రశ్నలకు సమాధానాల నివ్వండి.

అ. దేహమునకు ఆత్మ అవసరమా? ______________________

ఆ. ఆత్మకు దేహము కావలెనా? ______________________

ఇ. మనం మరణించినప్పుడు శరీరానికీ, ఆత్మకూ మధ్యన ఉండే అనుబంధం ఏమౌతుంది?

______________________

ఈ. మరణాంతరం ఆత్మకు ఏమవుతుంది? ______________________

______________________

ఉ. ఆత్మ పురోగమనం ఎంతకాలం పాటు కొనసాగుతుంది? ______________________

______________________

ఊ. జీవితం ఎప్పుడు ముగిసిపోతుంది? ______________________

______________________

______________________

2. ఈ విభాగాల్లో మనం చదివిన వాటిలో ఏవి, ఇక్కడున్న వాటితో ఏకీభవిస్తున్నాయో నిర్ణయించండి:

______ మరణమంటే ఒక శిక్ష.

______ ఆత్మకూ, శరీరానికీ మధ్యన సంబంధం, ఐహిక జీవిత పర్యంతం మాత్రమే నిలిచి ఉంటుంది.

______ దేహము శాశ్వత పురోగమనాన్ని సాగించగలదు.

______ ఆత్మ శాశ్వతంగా పురోగమిస్తుంది.

______ మరణమే జీవితానికి ముగింపు.

______ మన దేహాలు పైకిలేచే తీర్మాన దినం ఒకటి ఉంటుంది.

______ మరణసమయంలో, ఆత్మకు పూర్వంకన్నా మరింత స్వేచ్ఛ ఉంటుంది.

______ జీవితం మరణంతో అంతమౌతుంది.

______ మనం మరణానికి భయపడాలి.

______ ఆత్మకు ఆహారం, వస్త్రాలు, విశ్రాంతి, వినోదాలు అవసరం.

______ శరీరం శ్రమించినపుడు ఆత్మ అలిసిపోతుంది.

______ శరీరానికి కలిగే అనారోగ్యం, బలహీనతలు ఆత్మను ప్రభావితం చెయ్యవు.

______ మనిషికి మరణానంతరం ఇంకా భౌతికావసరాలు ఉంటాయి.

## 5వ విభాగము

ఆత్మ భౌతిక స్థానము నాక్రమించదని, భౌతికజీవులు అనుసరించినట్లు ప్రాకృతిక నియమాలను అనుసరించదని మనం గ్రహించాం. శరీరమే (తన) మాధ్యమంగా ఆత్మ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తుంది; కానీ ఆత్మ తన శక్తిని వినియోగించ డానికి కేవలం శరీరమే ఏకైక సాధనం కాదు. బహాఉల్లా ఇలా ఉద్ఘోషిస్తున్నాడు:

> **" నిర్గమన తిరోగమనవములన్నింటి కన్నను మానవాత్మ ఉదాత్తమని నిశ్చయముగ వచియింతును. అది నిశ్చలమైనది, అయినను అది పైకెగయును; అది చలియించును, అయినను నిశ్చలముగా నుండును."[8]**

ఇక అబ్దుల్-బహా మనకిలా ప్రవచిస్తున్నాడు:

> **" మానవాత్మ ప్రభావమూ, అవగాహనా - రెండు విధములని తెలియుడు, అనగా మానవాత్మకు నిర్వహణ, అవగాహన రెండు విధములుగా కలిగియుండును. శారీరక ఉపకరణావయవ ముల మాధ్యమముచే ఒక విధము. ఆ విధముగా అది కన్నులతో వీక్షించి, చెవులతో ఆలించి, జిహ్వతో వచించును. . . .**
>
> **" ఆత్మయొక్క ప్రభావమూ, చర్యల మరొక విధానము శారీరక ఉపకరణాలూ అవయవాల ప్రమేయము లేనట్టిది."[9]**

1. క్రింది వాక్యములలోని ఖాళీలను పూరించండి.

   అ. ______________________ ______________ కన్న మానవాత్మ ఉదాత్తము.

   ఆ. ________________ అయినను అది ________________

   ఇ. ________________అయినను అది ________________

2. ఈ ప్రపంచములో మానవాత్మ ప్రభావానుభూతుల నొందు విధములు రెండింటిని వివరించండి.

   ____________________________________________

   ____________________________________________

   ____________________________________________

   ____________________________________________

3. శారీరక ఉపకరణాల, అవయవాల ప్రమేయం లేకుండా ఆత్మ కలిగించు ప్రభావ, చర్యాగతులకు ఉదాహరణల నివ్వగలరా? ______________________________

   ____________________________________________

   ____________________________________________

## 6వ విభాగము

ఇప్పుడు, గత విభాగాలలోని చర్చల నేపథ్యంలో, బహాఉల్లా దివ్య లేఖనాలనుండి ఎంపిక చేసిన దిగువ ఉల్లేఖనాన్ని పఠించండి:

> **"మానవుని యాత్మ మహోత్కృష్టమైనదనియూ, అది సమస్త దైహిక, మానసికదౌర్బల్యరహిత మనియూ నెఱుగుము. వ్యాధిగ్రస్తుడు బలహీన లక్షణము లను ప్రదర్శించుటయనునది, ఆతడి యాత్మకును శరీరమునకును మధ్యన నెలకొను ప్రతిబంధకములవలననే; ఏలయన, ఆత్మ - దైహికరుగ్మతా ప్రభావిత కాదు. దీపకాంతిని పరికింపుము. ఏ బాహ్యవస్తువు తన ప్రకాశము నవరోధించి నను, తరగని శక్తితో దీపము ప్రకాశింపుచునేయుండును. అవ్విధముగనే, మానవ దేహమును బాధించు ప్రతి రుగ్మతయూ, ఆత్మను తన సహజ శక్తిసామర్థ్యము లను ప్రదర్శింప నీయక నిరోధించు ప్రతిబంధకమే. అయిననూ, దేహమును వీడునపు డది, భూమిపైగల యే శక్తియూ సాటిరాజాలనంతటి యుత్కృష్టతను ప్రదర్శించి, ప్రభావమును కనపరచును. స్వచ్ఛమును, నిర్మలమును, పవిత్రీకృతమును నగు ప్రతి యాత్మయూ, అద్భుత శక్త్యను గ్రహీతయై మహదానందముతో పారవశ్యము నొందును."[10]**

1. దైహిక లేదా మానసిక దౌర్బల్యములతోఆత్మ ఎలా ప్రభావితం కాదో, అది శరీరము నుండి విడివడునపుడు ఏమి ప్రదర్శితమౌతుందో మీ స్వంతమాటలలో వివరించండి.

2. మన భౌతిక దేహాల మరణానంతరం మనం మన వ్యక్తిత్వాన్ని కొనసాగించగలమా? ______________

## 7వ విభాగము

బహాఉల్లా ఇలా ప్రవచిస్తున్నాడు:

> **"ఇప్పు డిక మానవుని యాత్మకును, మరణానంతరము దాని మనుగడకును సంబంధించిన నీ ప్రశ్నమును గురించి. శరీరముతో తన వియోగానంతర మది, తాను భగవత్సాన్నిధ్యము నొందునంత వరకు యుగముల, శతాబ్దుల పరిభ్రమణములైనను, యీ ప్రాపంచికపరివర్తనము లైనను, అవకాశము లైనను మార్పును చెందింపలేనట్టి స్థితిలో పురోగమనమును సాగింపుచునే యుండునని సత్యవాక్కుగ నెఱుగుము. భగవంతుని దివ్యసామ్రాజ్యము, ఆయన సార్వభౌమత్వము, ఆయన మహత్తు, ఆయన యధికారము నెలకొనియున్న పర్యంతమది విలసిల్లును. అది భగవంతుని సంకేతములను, లక్షణములను ప్రదర్శన మొనరించును; ఆయన దాక్షిణ్యానుగ్రహముల నభివ్యక్తము చేయును."**[11]

1. భౌతిక మరణానంతరం, ఆత్మ ఎంత కాలంపాటు పురోగమనాన్ని సాగిస్తుంది? ________________

________________________________________

2. భగవత్సాన్నిధ్యము వంకకు ఆత్మ ఏస్థితిలో తన గమనాన్ని కొనసాగిస్తుంది? ________________

________________________________________

________________________________________

________________________________________

3. ఆ స్థితిలో ఆత్మ ప్రదర్శించే కొన్ని లక్షణములు, చిహ్నములు ఏమిటి? ________________

________________________________________

________________________________________

4. ఇంతవరకూ మనం అధ్యయనం చేసిన దాని ఆధారంగా, ఈ క్రింది వ్యాఖ్యలు నిజమేనేమో నిర్ధారించండి:

_____ భగవంతుని దివ్యసామ్రాజ్యం శాశ్వతంగా విలసిల్లుతుంది.

_____ దైవలక్షణాలను ప్రదర్శించగల సామర్థ్యం ఆత్మకు ఉంది.

_____ దివంగతుల నిమిత్తం మనం చేసే ప్రార్థనలు వారి ఆత్మల పురోగమనాన్ని ప్రభావితం చేయవు.

_____ ఆత్మ ఎన్నడూ ఉనికిని కోల్పోదు.

## 8వ విభాగము

బహాఉల్లా ఇలా ప్రకటిస్తున్నాడు:

**"ఆకర్ణించెడి ప్రతి కర్ణమును నిర్మలముగా, నిష్కల్మషముగా నుంచినచో, అది : 'నిక్కముగా, మేము భగవంతుని సంబంధీకులము, ఆయన చెంతకే మేము తిరోగమించెదము,' అనెడి పవిత్రవాక్కులను పలికెడి స్వరమును సర్వకాలముల యందునను, సమస్తదిశలనుండియును శ్రద్ధగా నాలకించునని తెలియుము. మానవుని భౌతిక మరణ, తిరోగమన మర్మములు బహిర్గతములు కాలేదు; . . .**
**"ఆత్మవిశ్వాసముగల ప్రతి విశ్వాసికిని, మృత్యువు సునిశ్చయముగ జీవన కలశమునే అందించును. అది ఆనందమునిచ్చును; అది ఆహ్లాద వాహకము. అది అమరజీవనపురస్కృతిని బహూకరించును.**

**"నిజైకదైవము——సమున్నత మాయన వైభవము——ను గుఱుతించుట అను మానవుని ఐహిక జీవనఫలమును రుచిజూచిన వారి స్వర్లోక జీవితము, మేము వర్ణింపజాలనిది. సమస్త లోకాధీశుడైన భగవంతునితోనే తత్సంబంధిత జ్ఞానమున్నది."**[12]

**"ఓ పరమోన్నతుని పుత్రుడా! నీకు మృత్యువును సంతోషవార్తావహుని గావించితిని. మరి, దుఃఖింతువేల? కాంతి తన ప్రభను నీపై ప్రసరించునటు లొనరించితిని. మరి, దానినుండి వైదొలగి, తెరమఱుగున దాగెదవేల?"**[13]

1. ఇక్కడున్న వ్యాఖ్యలలో ఏవి సత్యమైనవి?

_____ మానవుని ఆత్మ భగవంతుని వద్ద నుండి వచ్చి, తిరిగి ఆయన వద్దకే మరలిపోతుంది.

_____ మరణానంతర జీవితజ్ఞానం అంతా భగవంతునితోనే ఉన్నది.

_____ ఆత్మవిశ్వాసముగల విశ్వాసికి మరణమే జీవితం.

_____ మృత్యువు సంతోషవార్తావహుడు

_____ మృత్యురహస్యములు అందరూ ఎఱిగినవే.

_____ మనం జీవితపు ఔదార్యాలను దాచుకోవాలి, అయినా మృత్యువుకు భయపడ కూడదు, ఎందుకంటే, అది ఒక సంతోష వార్తావహుడు.

_____ మరణానంతర జీవితం గురించి తెలుసుకోవడం మనకు ముఖ్యం కాదు.

2. ఈ విభాగాలలో మనం అధ్యయనం చేసిన దానిని మదిలో ఉంచుకుని - జీవితం, మరణం, దేహం, ఆత్మ -- వీటిని గుఱించి ఒక చిన్న పేరాను వ్రాయండి.

## 9వ విభాగము

అబ్దుల్-బహా ఇలా వివరిస్తున్నాడు:

"మానవుడు తన జీవితారంభమున గర్భస్థలోకమునం దుండెను, అక్కడ అతడు ఈ లోకములో ఎదుగుటకు శక్తి యోగ్యతలను వృద్ధి చేసుకొన్నాడు. ఈ ప్రపంచములో అవసరమయ్యే సామర్థ్యాల నాత డాలోకములోనే గైకొన్నాడు. ఈ ప్రపంచములో అతనికి కళ్ళు అవసరమైనవి; వాటిని ఆలోకములో పొందినా డతడు. ఈ ప్రపంచములో తన కవసరమైన శక్తులనన్నింటినీ అతడు గర్భస్థ లోకములోనే పొందినాడు. ఆలోకములోనే ఈ ప్రపంచానికి సంసిద్ధుడై ఈ ప్రపంచములోకి ప్రవేశింపగానే, తన కవసరమయ్యే శక్తులున్నాయని గ్రహించాడు, ఈ జీవితానికి వలయు అవయవములను ఆ ప్రపంచములోనే పొందాడు. దాని ననుసరించియే ఈ ప్రపంచములోనూ అతడు ఊర్ధ్వ ప్రపంచమునకు సంసిద్ధుడు కావలె. దివ్య సామ్రాజ్యములో అవసరమగు వాటిని అత డిక్కడే పొంది సిద్ధము చేసికొనవలె. ఈ ప్రపంచాని కవసరమగు వాటిని గర్భాశయ లోకమున ఆర్జించుకొనినట్లే దివ్యలోకములో తన కవసరమగు శక్తులను -- చెప్పాలంటే, స్వర్గసంబంధ శక్తులనన్నింటినీ -- ఈ ప్రపంచములోనే ఆర్జించు కోవాలి."[14]

1. క్రింది వ్యాఖ్యలు నిజమో కాదో నిర్ణయించండి:

_____ ఈ ప్రపంచానికి అవసరమైన శక్తులూ, సామర్థ్యాలూ గర్భస్థలోకంలోనే సంతరించుకోవడమైనది.

_____ అనంతర ప్రపంచ జీవనము కొఱకు మనం సిద్ధం కానక్కర లేదు.

_____ దివ్యసామ్రాజ్యలోకంలో మన కవసరమయ్యే వాటిని ఇక్కడే సంపాదించుకోవాలి

_____ ఈ జీవిత పరమావధి అనంతర ప్రపంచ జీవితానికి అవసరమైన శక్తులను సముపార్జించుకోవడమే.

_____ మనిషి మరణించి భగవంతుని దివ్యసామ్రాజ్యానికి వెళ్లిపోవడంతో నిజమైన జీవితం మొదలౌతుంది.

_____ నిజమైన జీవితం ఈలోకంలో ఆరంభమై భౌతిక మరణానంతరమూ కొనసాగుతుంది.

2. గర్భస్థ లోకంలో మానవుడు సంతరించుకునే కొన్ని సామర్థ్యాలేమిటి?

_______________________________________________

_______________________________________________

3. మరణానంతర జీవితం నిమిత్తమై ఇక్కడ సముపార్జించుకోవలసిన కొన్ని యోగ్యతలేమిటి?

_______________________________________________

_______________________________________________

## 10వ విభాగము

బహాఉల్లా ఇలా ప్రకటిస్తున్నాడు:

> **"ఈ దివ్యయుగమున మానవుని కర్తవ్యమెల్లయు, తన నిమిత్తము భగవంతు డభివర్షించిన కారుణ్యాఝురియందున తన భాగము నొందుటయే. కావున, ఎవ్వరునూ తమ కందిన భాండ విస్తృతినో, దాని యల్పతనో గణియింపకుందురు గాక. కొందరికి దొరికిన భాగమొక మనుజుని కరతలమున యిముడవచ్చును, మరికొందరికి లభియించిన భాగ మొక చిరుపాత్రను పూరింప వచ్చును; ఇక మిగిలినవారి దొక బృహత్ పాత్ర పరిమాణము కలదియునై యుండ వచ్చును."**[15]

1. పై ఉల్లేఖనం నేపధ్యంలో, ఈ ప్రశ్నలకు జవాబులను ఇవ్వండి:

అ. ఈ దివ్యయుగంలో ప్రతి వ్యక్తి యొక్క కర్తవ్యమేమిటి? _______________

_______________________________________________

ఆ. భగవంతుడి నుండి మీరు అందుకొన్న ఆశీస్సులు కొన్నింటిని పేర్కొనండి. _______________

_______________________________________________

_______________________________________________

ఇ. పై ఉల్లేఖనానికి చెందిన భాండవిస్తృతి అనే పదబంధంలోని 'భాండము' దేనిని సూచిస్తుంది?

______________________________________________

ఈ. మన కనుగ్రహింపబడిన 'భాండవిస్తృతినో, దాని యల్పతనో' (అధిక సామర్థ్యాన్నో, అల్ప సామర్థ్యాన్నో) మనం ఎందుకు పరిగణించకూడదు? ______________________________

______________________________________________

______________________________________________

______________________________________________

ఉ. భగవదనుగ్రహంలో మన వంతును స్వీకరించనీయక మనలను నిరోధించే వాటిలో కొన్నింటిని పేర్కొనండి ______________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

2. క్రింది వాటిలో ఏవి సత్యమైనవి?

____ మన సామర్థ్యపు'భాండవిస్తృతి, దాని యల్పత' (మనకు గల అధిక సామర్థ్యం కానీ, అల్ప సామర్థ్యం కానీ) మనమెంత వివేకవంతులమో సూచిస్తుంది.

____ భగవత్సేవ చేయడానికి - మనం మన బలహీనతలను మరిచి అయనలో పరిపూర్ణ విశ్వాసాన్ని ఉంచాలి.

____ భగవంతుడు మనకు ప్రసాదించిన సామర్థ్యాలను మనం ఈ ప్రపంచములోనే వృద్ధి చేసుకోక పోతే, మనం అనంతర ప్రపంచమునకు చేరినపుడు మన ఆత్మలు బలహీనములై ఉంటాయి.

## 11వ విభాగము

బహాఉల్లా ఇలా వచిస్తున్నాడు:

**"ఆత్మ స్వభావమును గురించి నన్నడిగినావు. సత్యముగా, ఆత్మ భగవంతుని సంకేతమనియూ, మహామేధావులైనను గ్రహియింపలేని యథార్థతాన్విత దివ్యమణియనియూ, తన్మర్మమును బహిర్గతం చేయగలనని యెంతటి సునిశితమేధ యేని, ఎన్నటికినీ ఆశింపజాలదనియూ నిక్కముగా దెలియుము. సృజితవస్తు సమస్తమునను, తన సృష్టికర్త మహోన్నతిని వెల్లడించువాటియందున మొదటిది యది; ఆయన వైభవమును గుఱుతెఱిగి, ఆయన సత్యమునకు నిబద్ధయై, ఆయన యెదుట ఆరాధనాపూర్వకముగా తొలుత ప్రణమిల్లునదది."**[16]

1. దిగువన ఇవ్వబడిన ఖాళీలను పూరించండి:

అ. ఆత్మ భగవంతుని ______________________

ఆ. ఆత్మ మహామేధావు లయినను గ్రహియింపలేని ______________ ______________దాని మర్మమును ______________ గలనని యెంతటి సునిశితమేధ యేని, ఎన్నటికినీ ఆశింపజాలదు.

ఇ. ______________నను, ______________ ______________ని వెల్లడించువానియందున______________ ఆత్మ.

ఈ. భగవంతుని వైభవమును తొలుత ______________నది ఆత్మయే.

ఉ. భగవంతుని సత్యమునకు తొలుత ______________ అగునది ఆత్మయే.

ఊ. భగవంతుని యెదుట ______________ పూర్వకముగ తొలుత ప్రణమిల్లునది ఆత్మయే.

2. ఈ క్రింది వాటిలో ఏవి నిజం?

_____ ''బహిర్గతం చేయడ'' మంటే వెల్లడించడం.

_____ సృష్టింపబడిన వాటన్నింటిలోనూ మొదటగా భగవంతుణ్ణి గుర్తించేది మానవ మేధ.

_____ ''సునిశిత'' అంటే పదునైన అని అర్థం.

_____ ఆత్మ మర్మాన్ని ఒక విజ్ఞాని తెలుసుకుంటాడు.

_____ మహా తత్వవేత్తలు మాత్రమే భగవంతుని వైశిష్ట్యాన్ని వెల్లడింపగలరు.

_____ ఆత్మను మనమెన్నటికీ అర్థం చేసుకోలేం కనుక, దానిని గురించి యోచించ నవసరం లేదు.

## 12వ విభాగము

బహాఉల్లా ఇలా ప్రకటిస్తున్నాడు:

**'' తన బృహత్పక్షముల సమగ్రబలముతో, ఆహ్లాదాన్విత సంపూర్ణవిశ్వాసముతో, స్వర్లోకపు టనంతత్వమున విహరింపుచు, క్షుత్పిపాసా ప్రేరితయై , తన అధోభాగమందలి భువిపైగల బురదనీటికై వాంఛాన్వితయై మరలి, దిగివచ్చి, తత్సంబంధిత ఆశాపాశమున చిక్కు వడుటచే, తానెటనుండి యేతెంచెనో, ఆ దివ్యలోకములకు, తన యానమును పునరారంభిం చుట కశక్తనని గ్రహియించిన విహంగము వంటివారు మీరు. పంకిలమైన తన రెక్కల**

**కంటియున్న భారమును విదళించుకొన శక్తివిహీనయై, అంతవరకును స్వర్గవాసినియై యుండినదైన ఆ పక్షి, ఇపుడు ధూళిపై ఆవాసస్థలి నాశింపవలసి వచ్చినది కనుక, ఓ నా సేవకులారా, మౌఢ్యముతో, నిరర్థకవాంఛలనెడు రొంపితో మీ రెక్కలను మలిన పరచుకొన వలదు. ఈర్ష్యాద్వేషముల ధూళితో వాటిని కళంకిత మొనరించుకొనవలదు; తద్వారా, నా దివ్యజ్ఞాన స్వర్గములయందున విహరింపకుండ మీరు నిరోధింపబడరు.**"[17]

1. క్రింది వాక్యములను పూర్తి చేయండి.

అ. ఈ ఉల్లేఖనంలో బహాఉల్లా ప్రస్తావిస్తున్న పక్షి , మానవుని ____________________

ఆ. పక్షి ______________ వాసి.

ఇ. రెక్కలు పంకిల (బురదమయ) మైతే, పక్షి _______ లో అవాసస్థలి నాశించవలసి వస్తుంది.

2. ఇప్పుడు ఈ క్రింది ప్రశ్నలకు సమాధానముల నివ్వండి:

అ. ఆత్మ యొక్క "రెక్కలు" ఎలా "పంకిల" మౌతాయి?____________________

____________________

____________________

ఆ. ఆత్మ రెక్కలపై మోపబడే "భువిపైగల బురదనీటి" వంటి భారాలను కొన్నింటిని వివరించండి.

____________________

____________________

____________________

ఇ. దివ్య జ్ఞానస్వర్గములలో విహరించనీయక మనలను నిరోధించే కొన్ని అంశాలేమిటి? _______

____________________

____________________

ఈ. ఆత్మ తన దివ్య ఆవాసాన్ని వీడి ఈ ప్రాపంచిక ధూళిని (మట్టిని) తన అవాసంగా ఎందుకు చేసుకుంటుంది?

____________________

____________________

____________________

3. క్రింది వ్యాఖ్యలు సత్యమేనేమో నిర్ణయించండి:

_____ ఐహిక బంధాలు మన ఆధ్యాత్మిక పురోగతిని నిరోధిస్తాయి.

_____ మన దుర్మార్గము, దురాలోచనలు మనలను దివ్యజ్ఞాన స్వర్గాలలో విహరింపనీయక నిరోధిస్తాయి.

_____ ఈర్ష్యా ద్వేషాలు మానవుని సహజ లక్షణాలు;  అవి ఆత్మకు భారము కావు.

_____ ప్రాపంచిక విషయాలను త్యజించడం ద్వారా, మనం - సువిశాల స్వర్గములలో విహరించనీయక నిరోధించే భారములను వదిలించుకోవచ్చును.

_____ ఆత్మకు ఈ లోకములో ఆవాసమున్నది.

## 13వ విభాగము

బహాఉల్లా ఇలా అంటున్నాడు:

> **"ప్రపంచమునూ, అందు జీవించి, చరియించు సమస్తమునూ సృజియించిన 'ఆయన', తన నెఱిగి, తనను ప్రేమించగల అపూర్వవిశిష్టతనూ, సామర్థ్యమునూ—స్ఫూర్తిజనకముగ సకలసృష్టికి మూలాధారమగు సర్వప్రధానలక్ష్యముగ గణియింపదగిన సామర్థ్యమును—తన అప్రతిహత, సార్వభౌమేచ్ఛా ప్రత్యక్ష ప్రయోగమూలకముగ మానవునికి అనుగ్రహింప నెంచినాడు. . . .  ఆయన సృజితమగు ప్రత్యంశపు టంతర్గత వాస్తవికతపైననూ తన నామములయం దొకదాని తేజమును ప్రసరింపజేసి, దానిని తన స్వీయలక్షణములయం దొకదాని వైభవగ్రాహిని గావించినాడు. అంతియేకాక, ఆయన తన సమస్త నామముల, లక్షణముల శోభను మానవుని వాస్తవికతపై ప్రసరిల్లజేసి, దానిని సాక్షాత్తూ తననే ప్రతిబింబింపజేసే దర్పణాన్ని గావించినాడు. సమస్త సృజితాంశముల నుండి, కేవలం మానవుడు మాత్రమే, అంతటి మహోపకృతికీ, శాశ్వతానుగ్రహమునకూ పాత్రత నొందినాడు."**[18]

1. దిగువ ఖాళీలను పూరించండి:

అ. _____________ తనను _____________ తనను _____________ అపూర్వ విశిష్టతను, సామర్థ్యమును మానవునికి అనుగ్రహింపనెంచినాడు.

ఆ. సృజితమగు ప్రతి అంశపు అంతర్గత _______________ పైననూ తన నామములయం దొకదాని _________________________________ ను ప్రసరింపజేసి, దానిని తన _________________________________ దాని _________________ గావించినాడు.

ఇ. తన _________________________________ శోభను మానవుని వాస్తవికతపై ప్రసరిల్లజేసి దానిని _________ తననే ప్రతిబింబించే _________ న్ని

గావించినాడు.

2. ఇప్పుడు ఈ దిగువన ఉన్న ప్రశ్నలకు సమాధానముల నివ్వండి.

అ. భగవంతుని లక్ష ణములను కొన్నింటిని మీరు పేర్కొనగలరా? ______________________

______________________________________________________________

______________________________________________________________

ఆ. మానవాత్మ ప్రతిఫలింపగల భగవంతుని లక్షణములలో కొన్నింటిని పేర్కొనండి.____________

______________________________________________________________

______________________________________________________________

ఇ. ఈ లక్షణాలను ఎలా ప్రదర్శించవచ్చు?_______________________________

______________________________________________________________

ఈ. ఏ విశిష్టానుగ్రహమునకై మానవుడు ప్రత్యేకితుడైనాడు?_____________________

______________________________________________________________

______________________________________________________________

3. వీటిలో ఏవి సత్యము:

_____ మానవుడు మిగతా సృష్టికన్నా భిన్నమైన వాడు కాడు.

_____ భగవంతుని ఎఱిగి ఆయనను ప్రేమించగల సామర్థ్యమే సమస్తసృష్టిలోనూ నిక్షిప్తమైనట్టి సృష్టి సంబంధిత ఆకాంక్షా, ప్రాథమిక ఉద్దేశ్యమూ.

_____ భగవంతుని లక్షణాలలో ఒక దాని గ్రహీత కావడమే సృష్టింపబడిన ప్రతి వస్తువు యొక్క వాస్తవికత.

_____ మానవాత్మ దైవలక్షణాల నన్నింటినీ ప్రతిఫలిస్తుంది.

## 14వ విభాగము

బహాఉల్లా మనకు ఇలా చెబుతున్నాడు:

**''అయినను, దివ్యానుగ్రహప్రభాతనక్షత్రమును, దివ్యలోకపథనిర్దేశనమూలమును మానవుని వాస్తవికత కనుగ్రహించిన యీ శక్తులు - కొవ్వొత్తియందున జ్వాల, దీపిక యందున కాంతి రేఖలు సహజముగ నెలకొని యున్నటుల - ఆతనియందున స్వతస్సిద్ధముగ నెలకొని యున్నవి. దర్పణము నాచ్ఛాదించియున్న ధూళి, కశ్మలములచే సూర్యప్రకాశము కప్పివేయ బడగలిగినటుల, ఐహికవాంఛలచే యీ శక్తులశోభ మసకబార్పబడవచ్చును. కొవ్వొత్తి అయినను, దీపికఅయినను, తమ స్వకీయ, అసహాయ యుత్నములచే జ్వలియింపబడనూ**

జాలవు, తనకుతానుగ తన కశ్మలమును వదిలించుకొనుట అద్దమునకు యెన్నటికేని సాధ్యమూ కాదు. అగ్ని ప్రజ్జ్వలితము కానిదే దీపము యెన్నటికిని వెలుగ నేరదని, తన ముఖసీమ నుండి కశ్మలమును తుడిచివేయనంత వరకూ అద్దము సూర్యబింబమునైనను, దాని శోభావైభవములనైనను ప్రదర్శింపజాల దనునది స్పష్టము, నిక్కము.''[19]

1. ''స్వతస్సిద్ధముగ''అనే మాటకు అర్థమేమిటి? __________________

2. మానవుడి ఆత్మలో స్వతస్సిద్ధముగ ఉన్న కొన్ని సామర్థ్యా లేమిటి? __________________

3. దీపికకు గల సామర్థ్య మేమిటి? __________________

4. అద్దానికిగల సామర్థ్య మేమిటి? __________________

5. వెలుతురు నివ్వడానికి దీపికను మీరేం చేయాలి? __________________

6. కాంతిని ప్రతిఫలించేందుకు అద్దాన్ని మీరేం చేయవలసి ఉంటుంది? __________________

7. దీపికైనా, అద్దమైనా తమంత తాముగా తమ సామర్థ్యాలను ప్రదర్శించగలవా? __________________

8. ఈ రెండు ఉదాహరణలనూ మానవుడి ఆత్మ పరిస్థితికి ఎలా అనువర్తించగలం? __________________

9. మానవాత్మ తన సామర్థ్యాన్ని ప్రదర్శించేలా చేసేది ఎవరు? __________________

## 15వ విభాగము

బహాఉల్లా ఇలా అంటున్నాడు:

''ప్రాచీనాస్తిత్వ జ్ఞానద్వారము మనుష్యదృష్టికి యింత వరకూ మూయబడియే యున్నది, ఎన్నటికినీ మూయబడియేయుండును. ఏ మానవమేధయూ, ఆయన పవిత్రాస్థానప్రవేశము నొందజాలదు. అయిననూ, ఆయన తన కారుణ్యాచిహ్నముగా, తన వాత్సల్యప్రతీకగా, మానవులకు తన దివ్యపథనిర్దేశక దినకరులను, తన దివ్యైక్యతాచిహ్నములను ప్రత్యక్షీకరించి,

తత్పవిత్ర మూర్తుల పరిజ్ఞానము తన స్వీయజ్ఞానసదృశమై యుండవలెనని నిర్దేశించినాడు. వారిని గుఱుతించు నాతడు భగవంతుని గుఱుతించినాడు. వారి పిలుపు నాలించు నాతడు, భగవద్వాణి నాలకించినాడు, వారి దివ్యావిష్కరణ సత్యమునకు సాక్ష్యమును వహియించు నాతడు, సాక్షాత్తూ భగవంతుని సత్యమునకు సాక్షీభూతుడు. వారియెడ విముఖతను వహియించు నాతడు, భగవంతునికి విముఖుడు; ఇకవారియందున విశ్వాసము నుంచనివాడు, భగవంతుని యందుననూ విశ్వాసమునుంచలేదు. వారియందలి ప్రతియొక్కరును, ఊర్ధ్వ లోకములతో యీ ప్రపంచము ననుసంధానించు భగవంతుని దివ్యపథమే, భూలోక, స్వర్లోక సామ్రాజ్యవాసుల యందలి ప్రతియొక్కరికిని, ఆయన దివ్యసత్యధ్వజమే. వారు మానవులయందున, భగవంతుని దివ్యావతారములు; ఆయన దివ్యసత్య ప్రతీకలు; ఆయన యశోచిహ్నములు.''[20]

1. పై ఉల్లేఖనాన్ని మదిలో ఉంచుకుని క్రింది ప్రశ్నలకు సమాధానాలను ఇవ్వండి

   అ. భగవంతుడిని నేరుగా తెలుసుకోవడం మనకు సాధ్యమేనా? ______________________

   ఆ. మరి, భగవంతుడిని మనమెలా తెలుసుకోగలం? ______________________

   ______________________________________________

   ఇ. దివ్యపథనిర్దేశక దినకరులు కొందరి పేర్లను మీరు చెప్పగలరా? ______________________

   ______________________________________________

   ఈ. భగవంతుని దివ్యావతారాల పిలుపును ఆలకించినవారు ఎవరి వాణిని ఆలకించినట్లు? ________

   ______________________________________________

   ఉ. భగవంతుని దివ్యావతారాల పిలుపును అలక్ష్యం చేసినప్పుడు, మనం ఎవరికి విముఖుల (దూర) మైనట్లు? ______________________

2. క్రింది వాక్యాలను పూర్తి చేయండి:

   అ. ప్రాచీనాస్తిత్వ జ్ఞానద్వారము ______________________కి యింత వరకూ మూయబడియే యున్నది, ఎన్నటికినీ మూయబడియే యుండును.

   ఆ. ఏ మానవమేధయూ, ______________________ ప్రవేశము నొందజాలదు.

   ఇ. భగవంతుడు తన దివ్యావతారాలను, తన ______________________ గా, తన ______________________ గా పంపినాడు.

   ఈ. భగవంతుడి దివ్యావతారాల జ్ఞానం ______________________ జ్ఞానం వంటిదే.

   ఉ. వారిని గుర్తించినవారు______________________

ఊ. వారి పిలుపును ఆలించినవారు ____________________

ఋ. ఆ దివ్యులయందరి ప్రతి యొక్కరును ____________________

____________________ దివ్యపథమే.

3. క్రింది వాటిలో ఏవి సత్యము?

_____ మనం కేవలం మన యత్నముల ద్వారానే ఆధ్యాత్మికంగా ఎదగ గలము.

_____ భగవంతుని మనకు మేధస్సు నిచ్చాడు; మన పురోగతికి అది సరిపోతుంది.

_____ భగవంతుని దివ్యావతారాన్ని యెఱుగుటచే మనం ఆధ్యాత్మికంగా పురోగతినొందుతాము. అదనంగా మరే ప్రయత్నమునూ చేయవలసి ఉండదు.

_____ భగవంతుని దివ్యావతారాన్ని యెఱుగుటచేతను, ఆయన బోధనలకు అనుగుణంగా జీవించడానికి యత్నించుట చేతను - మనం ఆధ్యాత్మికంగా పురోగతినొందుతాము.

_____ మనం భగవంతుడిని నేరుగా తెలుసుకోగలము.

_____ మానవుడు సరిగ్గా భగవంతుని వలెనే కాగలడు.

_____ భగవంతుడు మానవుడి అవగాహనకు అతీతుడు.

_____ మనం భగవంతుని దివ్యావతారాల పిలుపును ఆలకించినప్పుడు భగవద్వాణిని ఆలకించామన్నమాట.

## 16వ విభాగము

బహాఉల్లా ఇలా ప్రకటిస్తున్నాడు:

**"మానవాళిని దివ్యసత్యపు ఋజుపథమునకు నిర్దేశించుటయను ఏకైకలక్ష్యనిమిత్తము భగవ త్ప్రవక్తలనూ, దివ్యవార్తాహరులనూ భువి కంపనైనది. తమ మృత్యుఘడియన పూర్ణ స్వచ్ఛతా పవిత్రతలతో, సంపూర్ణ పరిత్యాగముతో, మహోన్నతుని సింహాసనము నధిరోహింప గలుగు నటుల సమస్త మానవులకూ జ్ఞానమును గఱపుటయే వారి యావిష్కరణోద్దేశ్యము."**[21]

ఇంకొక రచనాభాగంలో ఇలా అంటున్నాడాయన:

**"మానవు డొక మహారక్షరేఖ. అయినను, సముచిత విద్యాహైన్యత - ఆతడు స్వతస్సిద్ధముగ**

సముపార్జించుకొని యున్నదాని నాతనికి దూరము గావించినది. ఆతడు భగవంతుని ముఖతః వెలువడునట్టి వచన మొక్కదాని మూలమున సృష్టిలోని కాహ్వానితు డైనాడు; ఇంకొక వచనముతో దివ్యమగు తన జ్ఞానమూలమును గ్రహియింప నిర్దేశితుడైనాడు; వేరొక వాక్కుచే నాతని స్థానమును, లక్ష్యమును పరిరక్షితములైనవి. మహాస్తిత్వ మిట్లనుచున్నాడు: అమూల్య మణిమయ సంపన్నమగు ఖనిగ మానవుని పరిగణింపుడు. కేవలము విద్యమాత్రమే - అది తన యైశ్వర్యము లను వెల్లడించి, తన్మూలమున మానవాళి లబ్ధినొందునటు లొనరింపగలదు. భగవంతుని దివ్యాభీష్టస్వర్గము నుండి యను గ్రహీతములైన పవిత్రలేఖనము లావిష్కరించిన దాని నేమానవుడైనను పర్యాలోచించె నేని, వాటి లక్ష్యము - మానవు లెల్లరును ఒకే యాత్మగ పరిగణింపబడ వలె ననియు, తద్వారా, ప్రతి మానసముపైనను ‘‘ సామ్రాజ్యము భగవంతుని,’’ దను పదసహితముద్ర యంకిత మొనరింపబడుననియు, సమస్త మానవాళిని దైవానుగ్రహ, కారుణ్య, దాక్షిణ్యాతేజ మావరించు ననియు ఆతడు తక్షణమే గ్రహియింప గలడు.’’[22]

1. ఏ పరమార్థము కొఱకు భగవంతుని ప్రవక్తలు, సందేశ వాహకులు భువికంపబడ్డారు. ____________

____________________________________________

____________________________________________

2. వారి ఆవిష్కరణమున దాగియున్న పరమార్థమేమిటి? ____________________

____________________________________________

____________________________________________

____________________________________________

3. ‘‘రక్ష రేఖ’’ అనే మాటకు అర్థమేమిటి? ____________________

4. విద్యాహైన్యత పరిణామమేమిటి? ____________________

____________________________________________

5. సముచిత విద్య ఏమి చేయగలదు? ____________________

____________________________________________

____________________________________________

6. మన విద్యామూలం ఏమిటి? ____________________

7. మన లక్ష్యం ఏమిటి? ____________________

____________________________________________

8. విద్య వెలువరింపచేసే మణులలో కొన్నింటిని పేర్కొనండి. ____________________

_______________________________________________

9. పవిత్ర లేఖనములపై ధ్యానం చేసినప్పుడు వెనువెంటనే మనం గుర్తించేదేమిటి? ______________

_______________________________________________

_______________________________________________

_______________________________________________

_______________________________________________

## 17వ విభాగము

బహాఉల్లా ఇలా ప్రవచిస్తున్నాడు:

> "అదియును గాక, శరీరవియోగానంతరపు టాత్మస్థితిని గురించి నన్నడిగినావు. మనుష్యాత్మ భగవన్మార్గములయందున పయనించి యుండెనేని, అది నిస్సంశయముగా, తిరిగి పరమ ప్రియతముని వైభవమున యుత్తిష్ఠత నొందునని సత్యప్రమాణముగనెఱుగుము. భగవంతుని ధార్మికతపై యాన! ఏ లేఖినియును వెల్లడింపజాలని, ఏ జిహ్వయును వర్ణింపజాలని యట్టి స్థాయి నది సాధించును. భగవంతుని దివ్యధర్మవిధేయమైన ఆత్మ, ఆయన దివ్యపథమున యచంచలుడై స్థిరముగనిలచిన, తన నిర్యాణానంతరము భగవత్‌సృజితలోకము లన్నియును తన మూలమున లబ్ధినొంద గల్గునంతటి శక్తిని సముపార్జించుకొనును."[23]

1. క్రింది వాక్యాలను పూర్తి చేయండి:

   అ. ఆత్మ కనుక భగవన్మార్గములయందున పయనించి యుండెనేని, అది నిస్సంశయముగ ___

   _______________________________________________

   _______________________________________________

   ఆ. _______________________________________________

   _______________________________ యట్టి స్థాయి నది సాధించును.

   ఇ. ______________ని ధర్మవిధేయమైన ఆత్మ ఆయన ______________న యచంచలుడై ____________________గ ____________________, తన ______________, ____________________లోకము లన్నియును తన ______________న ______________నంతటి శక్తిని సముపార్జించుకొనును.

## 18వ విభాగము

బహాఉల్లా ఇలా చెబుతున్నాడు:

"తాను దేహమును యెడబాసిన ఘడియయందున, ప్రపంచజనుల నిష్ఫలభావముల నుండి ప్రక్షాళితమైన యాత్మ ధన్యము. అట్టి యాత్మ తన సృష్టికర్త యిచ్ఛానుసారము జీవించి, చరియించి, సర్వోన్నత స్వర్గమున కేగును. స్వర్లోకదివ్యసేవికలును, మహాప్రాసాద వాసులును దానిని పరివేష్టింతురు; భగవంతుని దివ్యప్రవక్తలును, ఆయన యభిమానపాత్రులును తత్సాహచర్యము నపేక్షింతురు. వారితో, ఆ యాత్మ స్వేచ్ఛగా సంభాషించును, సమస్తలోకాధిపతి యైన భగవంతుని పథమున తనను సుస్థిరముగ నిలిపినదానిని, వారల కది వర్ణించును."[24]

"ఆతడు పాపిని క్షమియింపవలె, ఆతని యధోగతి నెన్నడును అసహ్యించు కొనరాదు, ఏలయన, తన స్వీయాంత మెటులుండునో యెవ్వడును యెఱుగడు. మృత్యుఘడియలో పాపి విశ్వాస తత్త్వమును గ్రహియించి, అమరజలమును పుక్కిట గ్రోలుచు, ఊర్ధ్వ లోక గణసముదాయము చెంతకు తన పయనము నారంభించుట యెన్ని సారులు జరిగియుండ లేదు! మరి, భక్తిపరాయణు డగు విశ్వాసి, తన యాత్మారోహణ ఘడియయందున, అధోలోకాగ్నియం దణగునటుల మారిపోవుట యెంత తఱచుగ చోటుచేసుకొని యుండలేదు!"[25]

1. శరీరం నుండి విడివడిపోయేటప్పుడు మన ఆత్మ పరిస్థితి ఎలా ఉండాలి? ________________

2. నిష్ఫలభావాలు కొన్నింటిని పేర్కొనండి. ________________

3. నిష్ఫలభావాలనుండి ప్రక్షాళితమైన ఆత్మ ఏ పరిస్థితిలో జీవించి, ఎక్కడికి వెళుతుంది? ________________

4. అటువంటి ఆత్మ సాహచర్యమును అపేక్షించే వారెవరు? ________________

5. అటువంటి ఆత్మ భగవంతుని దివ్యప్రవక్తలతోనూ, ఆయన అభిమానపాత్రులతోనూ సంభాషించ గలదా? ________________

6. మన ఐహిక జీవితం ఎప్పుడు, ఎలా ముగుస్తుందో మనకు ముందే తెలుసా? ___

7. మనకై ఉద్దేశింపబడిన శాశ్వత జీవితాన్ని సముపార్జించుకోవడానికి మనకు లభ్యం కావాలంటే, ఇప్పుడు మనమేం చేయగలం? ___

## 19వ విభాగము

అబ్దుల్-బహా ఇలా వివరిస్తున్నాడు:

**"ఈ ప్రాకృతిక దేహమును త్యజించిన పిదప మానవాత్మ శాశ్వతముగా జీవించును కనుక్త, జీవులన్నింటి వలెనే, నిశ్శంశయముగా పురోగమింపవలెననో, మృతుని ఆత్మ పురోభివృద్ధి చెందవలెనో, క్షమార్హము కావలెననో, దివ్యానుగ్రహ ఔదార్య, దయాళుత్వముల నొందవలెననో మనము ప్రార్థింతుము. అందుచేతనే బహాఉల్లా ప్రార్థనలలో పరలోకగతులైన వారికి భగవంతుని క్షమను, శిక్షావిముక్తిని అర్థింపనైనది. అంతియే గాక ఈ ప్రపంచములో జనులకు భగవంతుని అవసరమున్నట్లే, పరలోకమున కూడా వారికి ఆయన అవసరముండును. ఈ ప్రపంచములోనైనా, రానున్న ప్రపంచములోనైనా జీవులు సదా అవసరార్థులుగనే, భగవంతుడు పరిపూర్ణ స్వతంత్రునిగనే యుండుట జరుగును."**[26]

మరణించినవారి ఆత్మల కోసం మనమెందుకు ప్రార్థించాలి?

## 20వ విభాగము

అబ్దుల్-బహా ఇలా వ్రాస్తున్నాడు:

**"మానవాత్మ ఈ క్షణిక ధూళి సంచయమును వీడి పైకెగసి పరమాత్ముని లోకమున కారోహించి నపుడు, తెరలు తొలగిపోవును; వాస్తవములు వెలుగులోనికి వచ్చును; అంతకు మునుపు ఎఱుగని సకల సత్యములు స్పష్టమగును; నిగూఢ మర్మము లవగతమగును.**

**"గర్భస్థ లోకములో జీవి ఎటుల కంటికి అంధుడో, చెవికి బధిరుడో, జిహ్వకు మూగవాడో; ఎటుల సకలయవగాహనా రహితుడై యుండెనో యోచింపుడు. కాని ఆ చీకటి ప్రపంచము నుండి వెలువడి ఈ ప్రకాశమాన ప్రపంచములోనికి వచ్చినతోడనే అతని కన్ను వీక్షించినది, చెవి ఆలకించినది, నాలుక పలికినది. అవ్విధముగనే తాను ఈ మర్త్యలోకము నుండి భగవంతుని దివ్యసామ్రాజ్యము ను చేరినతోడనే, అతడు ఆత్మగ జనియించును; అతడి అవగాహనా చక్షువప్పుడు వివృతమగును, అతడి ఆత్మ శ్రవస్సు ఆలకించును, అంతకు మునుపు అతడెఱుగని సత్యములన్నియు తేటతెల్లమై, స్పష్టమగును."**[27]

1. దిగువ ఖాళీలను పూరింపుడు.

అ. మానవాత్మ ఈలోకమును వీడినపుడు
- తెరలు ______________________
- వాస్తవములు ____________________
- అంతకు మునుపెఱుగని సత్యములన్నియు____________________
- నిగూఢమర్మములు ____________________

ఆ. __________లోకములో మనం కంటికి _________________ చెవికి ___________ జిహ్వకు _______________.

ఇ. ఈ ప్రపంచములో జన్మించినపుడు మన కన్ను ______________________ మన చెవి _______________, మన నాలుక ___________________________.

ఈ. అవ్విధముగనే మనము భగవంతుని దివ్యసామ్రాజ్యమును చేరినంతనే _____________ _____________________________________________________

ఉ. అప్పుడు మన _______________ చక్షువు వివృతమగును, మన _______________ శ్రవస్సు లాలకించును, అంతకు మునుపు మనమెఱుగని ________________లన్నియు _______________ స్పష్టమగును.

2. క్రింది వ్యాఖ్యలు నిజమేనేమో నిర్ణయించండి:

_____ మనం గర్భస్థలోకములో ఉన్నప్పుడు, ఈ ప్రపంచమును గురించి మనమెఱుగుదుము.

_____ మన మరణానంతర స్థితి ఈ జీవితములో ఒక నిగూఢ సత్యము.

_____ మన మరణానంతరం పూర్తిగా నూతనములైన క్షితిజములు తెఱుచుకుంటాయి.

_____ మన మరణానంతరం పునర్జన్మించుటకై ఈ లోకమునకు మరలి వస్తాము.

## 21వ విభాగము

బహాఉల్లా ఇలా అంటున్నాడు:

**"ఇప్పు డిక తమ శరీరముల నుండి విడివడిపోయిన తదుపరి, మానవాత్మలు ఒండొరులను గురించిన స్పృహతోనే యుండిపోవునా యను నీ ప్రశ్నను గురించి. శోణమహానౌకలోని కేగి, అందున యుపస్థితులైన బహా జనుల యాత్మ లన్నియూ, ఒండొరులతో మమేకములై, సంభాషించుకొనుచు, తమ జీవితాశయముల, తమ లక్ష్యముల, తమ యత్నముల పరముగ నొకే యాత్మవలె వర్తించును. అవి నిజమునకు అభిజ్ఞములు , సూక్ష్మదృక్కులు, జ్ఞానప్రసాదితములు. సర్వజ్ఞుడును, సకలవివేకియును నగు ఆయన, దీని నివ్విధముగ నిర్దేశించినాడు.**

**" దైవనౌక నివాసులగు బహాజనుల యాత్మలన్నియూ, ఒండొరుల స్థితి గతులను లెస్సగ దెలియును ; సాన్నిహిత్యసౌహార్దబంధములతో ననుబంధితము లగును. అయిననూ, అట్టి స్థితి వాటి విశ్వాసముపైనను, వాటి వర్తనలపైనను ఆధారితము కావలె. ఒకే స్థాయియును, ఒకే స్థానమును గల యాత్మలకు ఒండొరుల సామర్థ్యస్వభావములును, సాఫల్యతాయోగ్యతలును సంపూర్ణముగ తెలియును. కాని, నిమ్నస్థాయి యాత్మలు తమకన్నను సమున్నతస్థితినొందిన యాత్మల స్థానమునైనను, యోగ్యతలనైనను తగువిధముగ నవగత మొనరించుకొనుట కశక్తములు. నీ ప్రభునినుండి ప్రతియొక్కడును తన పాలునొందును. తన యాత్మ సర్వజన సార్వభౌముడును, మహాశక్తియుతుడును, నిత్యసహిష్ణువును, సకల కరుణాన్వితుడును నగు భగవంతుని సాన్నిధ్యము నొందునంత దనుక, ఆయన దెసకు తన వదనమును మరలించి, ఆయన ప్రేమయందున స్థైర్యముతో పయనించిన మనుజుడు ధన్యుడు."**[28]

1. ఈ లోకములో మనమెఱిగిన వారిని అనంతర లోకమున గుర్తించగలమా? ____________________

2. అనంతర లోకమున ఆత్మలు ఎంత సన్నిహితంగా ఉంటాయి? ____________________

____________________________________________

3. అనంతర లోకమున ఆత్మల మధ్య వైవిధ్య, విశిష్టతలు దేనిపై ఆధారపడిఉంటాయి?

4. భగవంతుని దయకు పాత్రులు కాకుండా ఎవరైనా ఉంటారా?

## 22వ విభాగము

బహాఉల్లా మనకు ఇలా ఉపదేశిస్తున్నాడు:

> **"ఓ నా సేవకులారా! ఈ దినములలో ఈ భూతలముపై మీ అభీష్టములకు భిన్నములైన అంశములు భగవంతునిచే శాసింపబడి, ఏర్పరుపబడియున్నట్లైన మీరు దుఃఖించవలదు. ఎందుచేతనంటే, సౌఖ్యోపేతములు, దివ్యానందయుతములూ అయిన దినములు మీకై నిశ్చయముగా సంచయమై యున్నవి. పవిత్రములు, ఆధ్యాత్మికముగా కీర్తియుతములు అయిన ప్రపంచములోను, తదుపరి ప్రపంచములోను వాటివలన కలిగే ప్రయోజనములను అనుభవించుటకు, వాటి సౌఖ్యములలో పలుపంచుకొనుటకు, వాటి అనందానుగ్రహ భాగమును ఆర్జించుటకు, మీరు ఆయనచే నిర్దేశింపబడిన వారు. వాటిలో ప్రతిదానిని మీరు నిస్సందేహముగ పొందితీరగలరు."**[29]

1. క్రింది వ్యాఖ్యలలో ఏవి సత్యమో నిర్ణయించండి:

____ పరిస్థితులు మనం కోరుకున్న విధంగా లేనప్పుడు మనం దుఃఖభరితులం కావాలి.

____ మంచైనా, చెడైనా అంతా దైవనిర్దేశితమే.

____ మహదానందకర దినాలు మనకై వేచి ఉన్నాయి.

____ పవిత్ర, ఆధ్యాత్మిక వైభవప్రపూరిత దివ్యలోకాలను మనం తప్పక చూడగలము.

____ ఈ జీవితానా, అనంతర జీవితానా పవిత్ర, ఆధ్యాత్మిక వైభవప్రపూరిత దివ్యలోకముల ప్రయోజనాలలో పాలుపంచుకోవడం మన ధ్యేయం.

2. మన అభీష్టములకు భిన్నములైన పరిస్థితులు తారసిల్లినపుడు మనమెందుకు దుఃఖించకూడదు?

3. ఈ ఉల్లేఖనంలో బహాఉల్లా మనకు చేస్తున్న వాగ్దానమేమిటి? ______________________________

______________________________________________________________________

## 23వ విభాగము

ఈ భాగములో మీరు మానవ జీవిత పరమార్థముపై పర్యాలోచన గావించారు. ఆత్మ స్వభావము, ఈ ప్రపంచములో జీవితలక్ష్యము, ఆధ్యాత్మిక లక్షణములను వృద్ధి జేసుకోవలసిన ఆవశ్యకత, శాశ్వతజీవితము గురించి మనకు ప్రసాదించిన వాగ్దానము వంటి అంశాలను గురించి చాలావరకు తెలుసుకుని, ఆనందభరితు లైనారు. పుస్తకములోని రెండవ భాగములో మన స్వీయ ఆధ్యాత్మిక, మేధోవికాస యత్నం, సమాజ పరివర్తనకు తోడ్పాటు నందించడమన్న ద్విముఖీన లక్ష్యాన్ని గురించి చర్చించుకున్నాము. తిరిగి అదే అంశాన్ని తీసుకుని, ఆ లక్ష్యానికి సంబంధించిన రెండు అంశాలనూ ఆచరణలో పెట్టడానికి గల ప్రాధాన్యతను గురించి - ఆత్మ పురోగతికి సంబంధించి మీరు సంతరించుకున్న అవగాహన నేపథ్యంలో - యోచించే అవకాశం, మీకిక్కడ ఉన్నది. దిగువన ఉన్న భావనలపై, మీ బృందంలో చర్చించడం వల్ల మీ సమీక్షలకు ప్రయోజనం చేకూరవచ్చు.

*1. ఆధ్యాత్మిక లక్షణములను పెంపొందించుకోవడం.*

*2. భగవంతుని శాసనములను పాటించడం*

*3. మానవజాతి సంక్షేమానికి తోడ్పాటును అందించడం.*

*4. సేవా పథంలో పురోగమించడం.*

## ప్రస్తావిత గ్రంథాలు


1. From a talk given on 10 November 1911, published in *Paris Talks: Addresses Given by 'Abdu'l-Bahá' in 1911* (Wilmette: Bahá'í Publishing Trust, 2006, 2016 printing) no.29.12-13, p. 109.

2. From a letter dated 1 April 1946 written on behalf of Shoghi Effendi, published in *Lights of Guidance: A Bahá'í Reference File* (New Delhi: Bahá'í Publishing Trust, 1988, 2010 printing), no. 1820, p. 537.

3. From a letter dated 28 July 2016 written on behalf of the Universal House of Justice.

4. 'Abdu'l-Bahá', in *Some Answered Questions* (Wilmette: Bahá'í Publishing, 2016 printing) no.66.3, pp.352-53.

5. 'Abdu'l-Bahá', in *Some Answered Questions,* no.38.5, p. 220.

6. From a talk given by 'Abdu'l-Bahá' on 9 November 1911, published in *Paris Talks,* no.28.16. p. 104.

7. From a letter dated 31 December 1937 written on behalf of Shoghi Effendi, published in *Lights of Guidance,* no. 680, p. 204.

8. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, (ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రాంతీయ బహాయి కౌన్సిల్ ప్రచురణ, 2020, 82, [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh* (Wilmette: Bahá'í Publishing Trust, 1983, 2017 printing), LXXXII, par. 8, p. 183.]

9. 'Abdu'l-Bahá', in *Some Answered Questions,* no.61.1-2, p. 334.

10. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #80 [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh*, LXXX, par. 2, p. 174.]

11. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #81 [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh*, LXXXI, par. 1, p. 176.]

12. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #165 [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh*, CLXV, par. 1-3, pp. 391-92.]

13. బహాఉల్లా, నిగూఢ ప్రవచనములు, (ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రాంతీయ బహాయి కౌన్సిల్ ప్రచురణ, 2018, అరబ్బీ # 32 [Bahá'u'lláh, *The Hidden Words* (Wilmette: Bahá'í Publishing Trust, 2003, 2012 printing), Arabic no. 32, p. 11]

14. From a talk given on 6 July 1912, published in *The Promulgation of Universal Peace: Talks Delivered by 'Abdu'l-Bahá' during His Visit to the United States and Canada in 1912* (Wilmette: Bahá'í Publishing Trust, 2012) pp. 315-16. (authorized translation)

15. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #5 [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh*, V, par. 4, p. 8].

16. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #82 [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh*, LXXXII, par. 1, pp. 179-80].

17. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #153 [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh*, CLIII, par. 6, pp. 370-71].

18. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #27 [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh*, XXVII, par. 2, pp. 72-73].

19. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #27 [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh*, XXVII, par. 3, p. 73].

20. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #21 [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh*, XXI, par. 1, pp. 54-55].

21. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #81 [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh*, LXXXI, par. 1, p. 177].

22. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #122 [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh*, CXXII, par. 1, pp. 293-94].

23. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #82 [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh*, LXXXII, par. 7, p. 182].

24. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #81 [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh*, LXXXI, par. 1, pp. 176-177].

25. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #125 [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh*, CXXV, par. 3, pp. 300-1].

26. 'Abdu'l-Bahá', in *Some Answered Questions,* no.62.3, pp. 340-41.

27. *Selections from the Writings of 'Abdu'l-Bahá* (Wilmette: Bahá'í Publishing, 2015 printing), no. 149.3-4, pp. 246-47.

28. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #86 [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh*, LXXXVI, par. 1-2, pp. 192-93].

29. బహాఉల్లా దివ్యలేఖన సంహిత, #153 [Bahá'u'lláh, *Gleanings from the Writings of Bahá'u'lláh*, CLIII, par. 9, p. 375].